


నేటి దినపత్రిక

# సూర్య

గుంటూరు పల్నాడు

www.suryaa.com

గురువారం 06 నవంబర్ 2025 - పేజీలు 9


## ప్రకృతి వ్యవసాయం

- ప్రతి గ్రామంలో 50 మంది రైతులను ప్రకృతి సేద్యానికి ప్రోత్సహించండి
- పల్నాడు కలెక్టర్ కృతికా శుక్ల

# రైతుకు లాభదాయకం



**రాజుపాలెం మేజర్ న్యూస్:** ప్రతి గ్రామంలో కనీసం 50 మంది రైతులను ప్రకృతి వ్యవసాయ సాగులోకి తీసుకురావాలని పల్నాడు జిల్లా కలెక్టర్ శ్రీమతి కృతికా శుక్ల సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ ( ఎన్ ఎం ఎన్ ఎఫ్ ) కార్యక్రమం క్రింద, రైతు సాధికార సంస్థ ( ఆర్ వై ఎస్ ఎస్ ) ఆధ్వర్యంలో ఐసిఆర్పీలకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం జరుగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం కలెక్టర్ రాజుపాలెం మండలంలోని రైతు నాగేశ్వరరావు, జ్యోతి ప్రకృతి క్షేత్రాలను సందర్శించారు.మొదటగా ప్రకృతి వ్యవసాయంలోని తొమ్మిది సార్వత్రిక సూత్రాలు గురించి జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె. అమల కుమారి వివరణ ఇచ్చారు.

2 లో

### ఉచిత త్రీ వీలర్‌కు దివ్యాంగులు

# దరఖాస్తు చేసుకోవాలి

### - ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ



వినుకొండ మేజర్ న్యూస్: అర్హులైన దివ్యాంగులకు కూటమి ప్రభుత్వం ఉచితంగా త్రీ వీలర్ మోటార్ సైకిల్ లను అందజేస్తుందని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు కోరారు. www.apdas-cac.ap.gov.in వెబ్సైట్లో ఈనెల 25 లోపు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దివ్యాంగులు ఇబ్బంది పడకుండా వినుకొండ నియోజకవర్గంలోని అర్హులైన దివ్యాంగులకు ఉచితంగా చీఫ్ విప్ కార్యాలయంలో ఆన్లైన్ దరఖాస్తు చేయడం జరుగుతుందని, అందుకు ప్రత్యేకంగా కార్యాలయంలో సిబ్బందిని కేటాయించడం జరిగిందన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండి, రెగ్యులర్ డిగ్రీ, ఆపై ఉన్నత విద్య చదువుతున్న విద్యార్థులు, పదోతరగతి ఉత్తీర్ణులై స్వయం ఉపాధితో జీవించే దివ్యాంగులు 18 నుండి 45 ఏళ్ల లోపు 70 శాతం అంగవైకల్యం ఉన్న వారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. విద్యారత సర్టిఫికెట్ తో పాటు, సదరం సర్టిఫికెట్, రేషన్, ఆధార్ కార్డులతో దివ్యాంగులు చీఫ్ విప్ కార్యాలయంలో సిబ్బందిని సంప్రదించి ఉచితంగా ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవాలని, ఈ అవకాశాన్ని నియోజకవర్గ అర్హులైన దివ్యాంగుల అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

### మైనారిటీ అభ్యర్థులకు

## పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** మైనారిటీ అభ్యర్థులకు పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని మైనారిటీస్ ఫైనాన్సు కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ షేక్ ఫైజుద్దీన్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం

వివరాలు 2లో...

### ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో

# ఫుడ్ పాయిజన్

- -పలువురు విద్యార్థులకు అస్వస్థత
- - ఫుడ్ పాయిజన్ పై విద్యార్థుల ఆందోళన

2 లో

## ఈనెల 27న సింగపూర్‌కు

# ఉత్తమ ఉపాధ్యాయులు

- -డిసెంబర్ 5న మెగా పిటిఎంకు ఏర్పాట్లు చేయండి
- -డిఇఓలు, ఎంఇఓలు క్షేత్రస్థాయికి వెళ్లాల్సిందే
- -విద్యాశాఖ సమీక్షపై మంత్రి నారా లోకేష్



**మంగళగిరి, మేజర్ న్యూస్:** అధునాతన విద్యావిధానాలపై అధ్యయనానికి రాష్ట్రంలో 78మంది బెస్ట్ టీచర్ అవార్డు గ్రహీతలను ఈనెల 27వతేదీన సింగపూర్ పంపేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో విద్యాశాఖపై మంత్రి లోకేష్ బుధవారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఈనెల 27నుంచి డిసెంబర్ 2వతేదీ వరకు వారంరోజుల పాటు ఉత్తమ ఉపాధ్యాయులు సింగపూర్ లోని ప్రముఖ స్కూళ్లను సందర్శించాలి, అక్కడి అధునాతన సాంకేతికలతో అనుసరిస్తున్న బోధనా పద్ధతులు, క్లాసు రూముల్లో వాతావరణం తదితరాలపై

వివరాలు 2లో...

# ఉద్యోగాలు, పరిశోధనలకు విజ్ఞాన్ పెద్దపీట

- విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ వెల్లడి
- విజ్ఞాన్స్ వీశాట్ నోటిఫికేషన్ విడుదల
- మార్చి 1 నుంచి నుంచి ఏప్రిల్ 15 వరకు బీటెక్/బీఫార్మసీ ప్రవేశ పరీక్ష
- వీశాట్ 2026 దరఖాస్తుకు చివరి తేది ఫిబ్రవరి 25
- దేశవ్రాష్ట్రాల్లో పరీక్షా కేంద్రాలు ప్రతిభావంతులకు స్కాలర్‌షిప్‌లు




**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** యువతకు అత్యున్నత ఉద్యోగాలు కల్పించడం, వారిని గొప్ప పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా చేయడం, పరిశోధనలకు పెద్దపీట వేయడంలాంటి సమున్నత లక్ష్యాలతో తాము ముందుకెళుతున్నామని విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ బుధవారం తెలిపారు. విజ్ఞాన్ యూనివర్సిటీ 2026–27 సంవత్సరానికి సంబంధించి బీటెక్, బీఫార్మసీ, బీబీఏ, బీసీఏ, బీఎస్సీ, బీఏ ఎల్ఎల్బీ (హానర్స్), బీబీఏ ఎల్ఎల్బీ (హానర్స్), బీఎస్సీ (హానర్స్) అగ్రికల్చర్, ఫార్మ్–డీ అడ్మిషన్ల వీశాట్ 2026-27 నోటిఫికేషన్‌ను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మాట్లాడుతూ తాము బీటెక్‌లో అగ్రికల్చర్, బయోటెక్నాలజీ, బయోఇన్ఫర్మాటిక్స్,

వివరాలు 2లో...

# ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ఫుడ్ పాయిజన్

మొదటి పేజీ తరువాయి

**మంగళగిరి, మేజర్ న్యూస్:** రాజధాని ప్రాంతంలోని ఎస్ ఆర్ ఎం యూనివర్సిటీ విద్యార్థులు ఫుడ్ పాయిజనింగ్ కు గురైన విషయం బుధవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ నెల ఒకటవ తేదీన యూనివర్సిటీ క్యాంటీన్ లో భోజనం చేసిన పలువురు విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు తెలిసింది. క్యాంటీన్ లో భోజనం చేసిన విద్యార్థులు విరేచనాలు, వాంతుల భారిన పడటంతో యాజమాన్యం యూనివర్సిటీ ఆవరణలోని డిస్పెన్సరీకి తరలించారు. మరి కొందరు విద్యార్థుల పరిస్థితి విషమంగా ఉండటంతో వారిని మంగళగిరి, తాడేపల్లి, విజయవాడ లలో ప్రైవేట్ ఆసుపత్రులకు తరలించారు. ఇదిలా ఉండగా చికిత్స పొందుతున్న విద్యార్థుల్లో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. విషయాన్ని బయటకు పొక్కనీయకుండా యాజమాన్యం గోప్యంగా ఉంచడంతో పాటు బయటకు చెప్పిన పలువురు విద్యార్థులను బెదిరిస్తున్నట్లు సమాచారం. ఆహారంలో కల్తీ చోటు చేసుకుందని ఆరోపిస్తూ, గతంలో నేరుగా యూనివర్సిటీ హాస్టల్ ప్రాంగణంలోనే విద్యార్థులు ధర్నాకు దిగినప్పటికీ ఈ తరహా ఘటన తిరిగి చోటు చేసుకోవడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు భయాందోళన వ్యక్తం చేశారు. రాజమండ్రికి చెందిన ఓ విద్యార్థిని తాను బయట ఎక్కడా ఆహారం తీసుకోలేదని ఆదివారం ఎస్ ఆర్ ఎం హాస్టల్ మెస్ లోనే భోజనం చేశానని ఆ మరుసటి రోజు నుంచి వాంతులు విరేచనాలతో బాధ పడుతూ, రాజమండ్రి లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు పేర్కొంటూ సోషల్ మీడియా లో పోస్ట్ చేసిన వీడియో వైరల్ గా మారడంతో విషయం బయటకు పొక్కింది. కాగా ఎస్ ఆర్ ఎం లో హాస్టల్ ఫీజుల పేరుతో ఏటా రూ. లక్షల్లో యాజమాన్యం వసూలు చేస్తూ ఉడికి, ఉడకని మాంసాహారాన్ని విద్యార్థులకు ఆహారంగా అందించటం పై పలువురు విద్యార్థులతో పాటు వారి తల్లి దండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా ఫుడ్ సేఫ్టీ అధికారులు కన్నెత్తి కూడా వర్సిటీ వైపు చూడటం లేదని విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత కొంత కాలం క్రితం వరకు యూనివర్సిటీకి చెందిన గ్రీన్ పెరల్స్ సంస్థ క్యాంటీన్ భోజన సరఫరా బాధ్యతలు నిర్వహించగా, ప్రస్తుతం ఉత్తర భారత రాష్ట్రాలకు చెందిన ఫుడ్ ఎక్స్ ఓ సంస్థ ఆహార సరఫరా బాధ్యతలను తీసుకుంది. అప్పటి నుంచి భోజనం నాణ్యత లేకుండా అపరిశుభ్రంగా అందిస్తున్నారంటూ విద్యార్థులు ఆరోపిస్తున్నారు.

### అధికారుల విచారణ

ఎస్ఆర్ ఎం విశ్వవిద్యాలయం లో ఫుడ్ పాయిజనింగ్ తో వందలాది మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయం మీడియా ద్వారా బహిర్గతం కావటంతో అధికారులు అప్రమత్తం అయ్యారు. బుధవారం జిల్లా ఉన్నతాధికారులు, స్థానిక అధికారులు సంయుక్తంగా యూనివర్సిటీ నీ తనిఖీ చేసినట్లు సమాచారం.



### విద్యార్థుల ఆందోళన

ఫుడ్ పాయిజనింగ్ లేదంటూ కొట్టి పారేసిన యాజమాన్య వైఖరిని నిరసిస్తూ విద్యార్థులు బుధవారం రాత్రి మరో సారి ఆందోళనకు దిగారు. ఫీజులేమో లక్షలు భోజనం నాసిరకం అంటూ వర్సిటీ ప్రాంగణంలో నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. సమాచారం కోసం ప్రయత్నించిన మీడియా ప్రతినిధుల ఫోన్ లకు పబ్లిక్ రిలేషన్ అధికారులు స్పందించలేదు. ప్రభుత్వం జోక్యం చేసుకొని చర్యలు చేపట్టాలని విద్యార్థులు విద్యార్థి సంఘ నేతలు కోరుతున్నారు.

# ఉద్యోగాలు, పరిశోధనలకు విజ్ఞాన్ పెద్దపీట

మొదటి పేజీ తరువాయి

బయోమెడికల్, కెమికల్, సివిల్, సీఎస్ఈతో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీ, కంప్యూటర్ సైన్స్ అండ్ బిజినెస్ సిస్టమ్స్, డేటాసైన్స్, ఐవోటీ, ఈసీఈ, ఈసీఈ వీఎల్ఎస్ఐ, ఈఈఈ, ఫుడ్ టెక్నాలజీ, ఐటీ, మెకానికల్, రోబోటిక్స్ అండ్ ఆటోమేషన్, టెక్స్‌టైల్ టెక్నాలజీ, బీఫార్మసీ, ఫార్మాడీ, ఎం.ఫార్మసీ, బీఎస్సీ (హానర్స్) అగ్రికల్చర్, డిప్లొమా (సీఎస్ఈ. ఈసీఈ, మెకానికల్,ఈఈఈ) కోర్సులను అందజేస్తున్నామని చెప్పారు. వీటితో పాటు బీఎస్సీ ( సైకాలజీ), బీఎస్సీ (డేటా సైన్స్), బీఎస్సీ ( మ్యాథ్స్, స్టాటిస్టిక్స్, కంప్యూటర్స్), బీఎస్సీ ( ఆక్చూరియల్ సైన్స్), బీబీఏ, బీసీఏ, బీఏ (ఎల్ఎల్‌బీ), బీబీఏ (ఎల్ఎల్‌బీ), ఎంటెక్, ఎంబీఏ, ఎంసీఏ, ఎమ్మెస్సీ కెమిస్ట్రీ, ఎంఏ ఇంగ్లీష్, ఎమ్మెస్సీ డేటాసైన్స్, ఎమ్మెస్సీ సైకాలజీ, పీహెచ్‌డీ కోర్సులను కూడా అందజేస్తున్నామని చెప్పారు.

### మార్చి 1 నుంచి నుంచి ఏప్రిల్ 15 వరకు ప్రవేశ పరీక్ష

విజ్ఞాన్స్ యూనివర్సిటీ డీన్ అడ్మిషన్స్ డాక్టర్ కేవీ క్రిష్ణకిషోర్ మాట్లాడుతూ వీశాట్ దరఖాస్తులు గుంటూరు, విజయవాడ, హైదరాబాదు, విశాఖపట్టణం, ఏలూరు, రాజమండ్రిలలోని అన్ని విజ్ఞాన్ సంస్థలు, కార్యాలయాల్లో అందుబాటులో ఉంటాయని చెప్పారు. విద్యార్థులు యూనివర్సిటీ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. మార్చి 1 నుంచి ఏప్రిల్ 15 తేదీ వరకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణతోపాటు ఇతర రాష్ట్రాల్లోనూ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామన్నారు. వీశాట్ దరఖాస్తును ఫిబ్రవరి 25 తారీఖులోగా పూర్తిచేయాలన్నారు. వీశాట్‌లో తొలి 50లోపు ర్యాంకులు సాధించిన వారికి 50శాతం, 51-200లోపు ర్యాంకుల వారికి 25 శాతం, 201-2000లోపు ర్యాంకులు సాధించినవారికి 10 శాతం ఫీజు స్కాలర్‌షిప్ అందజేస్తున్నట్లు చెప్పారు. ఇంటర్ మార్కులు, జేఈఈ, మెయిన్స్, ఎంసెట్ ర్యాంకుల ఆధారంగానూ ఫీజు స్కాలర్‌షిప్‌కు అవకాశం కలదు. (

### పరిశ్రమలకు అనుగుణమైన సిలబస్

తమ యూనివర్సిటీ ఎప్పటికప్పుడు పాఠ్యాంశాలను మారుస్తూ.. పరిశ్రమ అవసరాలకు తగిన విధంగా సిలబస్‌ను కూర్చుతోందని వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. పాఠ్యాంశాలనన్నింటినీ ప్రయోగశాలలకు మరియు ప్రాజెక్టులకు అనుసంధానించడం, పరిశ్రమలకు తీసుకెళ్లి అవగాహన కల్పిస్తుండటం వల్ల విద్యార్థులకు బోధనను ఎంతో ఆసక్తిగా మార్చగలిగామని వెల్లడించారు. గత ఏడాది నుంచి ఆధునిక సాంకేతికాంశాలైన క్లౌడ్ కంప్యూటింగ్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, స్క్రిప్టింగ్ లాంగ్వేజ్, ఆర్టిఫిషియల్ నాలెడ్జి, రాపిడ్ ప్రొటోటైపింగ్, నానో టెక్నాలజీ, ఇమ్యునాలజీ, ఇమ్యునో ఇన్ఫర్మాటిక్స్ కోర్సులను బీటెక్‌తోపాటే విద్యార్థులకు అందిస్తున్నామని తెలిపారు. దీనివల్ల విద్యార్థులు అత్యున్నత ఉద్యోగాలను అందిపుచ్చుకోగలరని తెలిపారు

### రూ.48 కోట్లకు పైగా విలువైన ఫీజు రాయితీ

ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించడంలో తమ యూనివర్సిటీ ఎప్పుడూ ముందుంటుందని డైరక్టర్ అడ్మిషన్స్ ఏ. గౌరిశంకర్ రావు తెలిపారు. గతేడాది ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన ప్రతిభావంతులైన విద్యార్థులకు మొత్తం అన్ని కోర్సుల్లో రూ.48 కోట్లకు పైగా స్కాలర్‌షిప్స్ ఇచ్చామన్నారు. వీటితోపాటు సామాజిక బాధ్యతగా భావించి తమ యూనివర్సిటీలో అడ్మిషన్లు పొందే ఎస్సీ, ఎస్టీ విద్యార్థులందరికీ గత ఏడాది నుంచి 25 శాతం నుంచి 100 శాతం వరకు ఫీజు రాయితీ ఇస్తున్నట్లు వెల్లడించారు.

# ఈనెల 27న సింగపూర్‌కు ఉత్తమ ఉపాధ్యాయులు

మొదటి పేజీ తరువాయి

పూర్తిస్థాయి అధ్యయనంచేసి, రాష్ట్రంలో విద్యాప్రమాణాల మెరుగుకు మనం ఏం చేయగలమో నివేదిక రూపంలో అందజేయాలని అన్నారు. ఈనెల 26న రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా స్టూడెంట్ అసెంబ్లీ నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి. గత ఏడాది మాదిరిగానే డిసెంబర్ 5వతేదీన మెగా పేరెంట్ టీచర్ మీట్ ను రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణంలో నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలి. ఇందులో ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేయాలి. విద్యార్థుల పనితీరును తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు పరిశీలించే విధంగా లీప్ యాప్ ను డిజైన్ చేశాం, దీని పై విస్తృతంగా ప్రచారం చెయ్యాలని అన్నారు. లీప్ -1 గైడ్ లైన్స్ కు అనుగుణంగా ఎఫ్ ఎల్ ఎన్ (ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ)పై వందరోజుల కార్యాచరణను సిద్ధం చేయండి. రాష్ట్రవ్యాప్తంగా కడప మోడల్ స్మార్ట్ కిచెన్లను ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలి. నేషనల్ బెంచ్ మార్కుకు అనుగుణంగా పరక్, ఇతర విధానాలను సమర్థవంతంగా అమలు చేయాలి. రాష్ట్రవ్యాప్తంగా భవిత ఆటిజం సపోర్టు సెంటర్ల ఏర్పాటు, మౌలిక సదుపాయాలు, ఫ్యాకల్టీపై దృష్టిపెట్టాలి. ఇందుకోసం ఏర్పాటుచేసిన శాసనసభ్యుల కమిటీ సూచనలను పరిగణనలోకి తీసుకోవాలి. ఎన్ఎంఎంఎస్ స్కాలర్ షిప్పులకు ఎంపికకు అవసరమైన 8వతరగతి విద్యార్థులను చైతన్యపర్చి వారికి ప్రోత్సాహం కల్పించాలని మంత్రి లోకేష్ అధికారులకు సూచించారు. అమరావతి లో సెంట్రల్ లైబ్రరీ ఏర్పాటు, పబ్లిక్ లైబ్రరీల బలోపేతం, పాఠశాలల్లో డిజిటల్ లైబ్రరీల ఏర్పాటు తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. సమావేశంలో మానవ వనరులశాఖ కార్యదర్శి కోన శశిధర్, పాఠశాల విద్య కమిషనర్ విజయ రామరాజు, సమగ్ర శిక్ష స్టేట్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ అభ్యర్థులకు పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ

మొదటి పేజీ తరువాయి

మైనారిటీల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ అఫ్ మైనారిటీస్ సంస్థ సౌజన్యంతో నిరుద్యోగ మైనారిటీ యువతకు పోటీ పరీక్షలకు శిక్షణ ఇచ్చుటకు నిర్ణయించిందన్నారు. సబ్ ఇన్స్పెక్టర్ కానిస్టేబుల్, టెట్, డి.ఎస్సీ పోటీ పరీక్షలకు ఆన్‌లైన్, ఆఫ్ లైన్ ద్వార శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అర్హత, ఆసక్తి గల మైనారిటీ యువత దరఖాస్తులను ఆన్ లైన్ పోర్టల్ https://apcedmmwd.orgలో నమోదు చేసుకోవాలన్నారు. గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాలలో అర్హత గల మైనారిటీ నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వివరాలకు గుంటూరులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్సు కార్పొరేషన్ కార్యాలయంలో గాని, విజయవాడ భవానిపురంలో గల సి.ఇ.డి.ఎం కార్యాలయంలో గాని సంప్రదించవచ్చని లేదా 0866-2970567 ఫోన్ నంబర్ కు సంప్రదించవచ్చని తెలిపారు.

# ప్రకృతి వ్యవసాయం - రైతుకు లాభ దాయకం



మొదటి పేజీ తరువాయి

అనంతరం కలెక్టర్ ప్రకృతి పద్ధతుల్లో సాగుచేస్తున్న ఆరు ఎకరాల పొలాన్ని పరిశీలించారు.రైతులందరూ ఒక ఎకరంలో ప్రకృతి సాగు మొదలు పెట్టాలని సూచించారు. రాజుపాలెం రైతు నాగేశ్వరరావు మాట్లాడుతూ 2019లో ఒక ఎకరంతో మొదలుపెట్టి ప్రస్తుతం ఆరు ఎకరాల్లో కూరగాయలు, పూలు, ఫలపంటలు సాగుచేస్తున్నానని వివరించారు. ఘన జీవామృతం, ద్రవ జీవామృతం, దశపర్ణి కషాయం, అజ్ఞాస్త్రం, బ్రహ్మాస్త్రం వంటివి స్వయంగా తయారు చేసుకోవడం వల్ల పెట్టుబడి ఖర్చు తగ్గి లాభం పెరిగిందని, పొలం దగ్గరే అమ్మకాలు జరుపుతున్నానని తెలిపారు. 82 వేల ఎకరాల్లో ప్రకృతి సాగు లక్ష్యం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ సంవత్సరం 82 వేల ఎకరాల్లో ప్రకృతి సాగు లక్ష్యంగా నిర్ణయించగా, ఇప్పటికే ఖరీఫ్ సీజన్‌లో 60 వేల ఎకరాల్లో పీఎండిఎస్ విధానం అమలవుతోందని తెలిపారు.ప్రతి మండలంలో ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రాలు ( బి ఆర్ సి ఎస్ ) ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులకు ఈ సంవత్సరం సర్టిఫికేషన్ ఇవ్వడం జరుగుతుందని, దాని ద్వారా ఉత్పత్తులకు మార్కెట్ ధర కంటే 1.5 రెట్లు ఎక్కువ ధర లభిస్తుందని తెలిపారు. "ఇలా సాగు చేయడం వల్ల వినియోగదారులకు ఆరోగ్యకరమైన, నాణ్యమైన ఆహారం లభిస్తుంది కలెక్టర్ శుక్ల అన్నారు శుక్ల .ప్రకృతి సాగులో వాడే ఘన జీవామృతం, ద్రవ జీవామృతం, బీజామృతం, కోడిగుడ్డు నిమ్మరసం, విత్తన గుళికల తయారీ విధానాలను ప్రదర్శించారు. చేలో పనిచేస్తున్న రైతు కూలీలతో మమేకమై వారి కుటుంబ స్థితి, పనుల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కూలీల కొరతను అధిగమించడానికి ప్రభుత్వం అందిస్తున్న డ్రోన్ పిచికారీ విధానాన్ని రైతులు వినియోగించుకోవాలని సూచించారు. ప్రకృతి ప్రళయాలను తట్టుకునే శక్తి ప్రకృతి వ్యవసాయానికే సాధ్యం అన్నారు. పల్నాడు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె. అమల కుమారి మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలో 132 గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయం అమలవుతోందని, రబీ సీజన్‌లో 398 గ్రామ పంచాయతీల్లో ఎన్ ఎమ్ ఎన్ ఎఫ్ క్రింద అమలు చేయబోతున్నామని తెలిపారు.ప్రతి మూడు గ్రామాలను ఒక క్లస్టర్‌గా ఏర్పాటు చేసి, మొత్తం 190 క్లస్టర్లలో 125 మంది రైతులు 125 ఎకరాల్లో ప్రకృతి సాగు చేపడతారని వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి జగ్గారావు, ప్రాజెక్ట్ డైరెక్టర్ డిఆర్డిఏ ఝాన్సీ, జిల్లా ఉద్యానవన అధికారి వెంకట్రావు, ఏపీఎంఐ పిడి ఆంజనేయులు, తాసిల్దార్ సరోజ, క్రోసూరు డివిజన్ %ూణూ% మస్తానమ్మ, మండల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# రౌడీషీటర్లు కౌన్సిలింగ్‌కు రాకపోతే ఉపేక్షించం

- త్రీ టౌన్ సీఐ సాంబశివరావు



తెనాలి, మేజర్ న్యూస్ : రౌడీషీటర్లకు ప్రతి వారం కౌన్సిలింగ్ కు తప్పని సరిగా హాజరు కావాలని త్రీ టౌన్ సీఐ సాంబశివరావు ఆదేశించారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఆదివారం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహిస్తు న్నామన్నారు. కౌన్సిలింగ్ కు రానివారికి ఉపేక్షించేది లేదన్నారు. కౌన్సెలింగ్ కు హాజరు కానీ కొంతమంది రౌడీషీటర్ల ఇంటికి వెళ్లి కౌన్సిలింగ్ నిర్వహించినట్లు ఆయన చెప్పారు. కౌన్సిలింగ్ కు రాకపోతే తానే ఎస్ఐ, సిబ్బందితో కలిసి ఇంటికి వస్తామన్నారు. రౌడీషీటర్ల తప్పని పరిస్థితుల్లో కౌన్సిలింగ్ కు హాజరుకాలేకపోతే ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. దౌర్జన్యం, సెటిల్మెంట్లకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయన్నారు.

# తాగునీరు సరఫరాలో నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు

## జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** జిల్లాలో ప్రజలకు సురక్షిత తాగునీరు సరఫరాలో నిర్లక్ష్యం వహించి ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా హెచ్చరించారు. బుధవారం జిల్లా కలెక్టరు ఏ తమీమ్ అన్సారియా ఫిరంగిపురం లో సమగ్ర రక్షిత త్రాగునీటి పథకంను ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్లోరినేషన్ ప్రక్రియ, ఫిల్టర్ బెడ్లు, పంపింగ్ మోటర్ల పనితీరును, నీటి శాంపిల్స్ పరీక్ష ఫలితాలు నమోదు చేసే రిజిస్టర్ లను కలెక్టర్ పరిశీలించారు. ఓవర్ హెడ్ ట్యాంక్ శుభ్రం చేయించటంలో నిర్లక్ష్యం వహించిన ఇంజనీరింగ్ అసిస్టెంట్ పై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు సరఫరా చేసే తాగునీరులు పూర్తిస్థాయిలో నిర్దేశిత మార్గదర్శక ప్రకారం శుభ్రపరిచి, శాంపిల్స్ నిరంతరం పరీక్షలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఫిరంగిపురంలోని ఎస్ డబ్ల్యు పీ సీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. తడి, పొడి వ్యర్థాలు వేరు చేసే విధానాన్ని, తడి వ్యర్థాలతో సేంద్రియ ఎరువులు తయారుచేసే విధానాన్ని పరిశీలించారు. గ్రీన్ అంబాసిడర్ల పనివేళలు, వారికి అందిస్తున్న రక్షిత పరికరాలు వివరాలు, కేంద్రంలో నిర్వహించే విధులు తెలుసుకున్నారు. గ్రామం నుంచి వచ్చే వ్యర్థాలను ఎస్ డబ్ల్యు పీ సీ కేంద్రం లో సక్రమంగా నిర్వహణ చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సాయికుమార్, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ కళ్యాణ చక్రవర్తి, ఆర్డీవో శ్రీనివాసులు, తహసిల్దార్ జె ప్రసాదరావు, ఎంపీడీవో శివ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.



## న్యాయస్థాన భవనాలను పరిశీలించిన శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు

**గురజాల మేజర్ న్యూస్:** గురజాల పట్టణంలో ఉన్న న్యాయస్థాన భవనాలను గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు బుధవారం పరిశీలించారు. హైకోర్టు ఇచ్చిన సర్కులర్ దృష్ట్యా బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కోట శ్రీనివాసరావు, కత్తి చలమరాజులు ఆధ్వర్యంలో గతంలో హైకోర్టు న్యాయమూర్తులు కలిసి కోర్టు శాశ్విత భవనాలను ప్రభుత్వం వైపు నుండి సహాయ సహకారాలు చేయవలసినదిగా విజ్ఞప్తి చేయడం జరిగినది. అయితే ఇచ్చిన మాట ప్రకారం శాసనసభ్యులు నేడు కోర్టు ప్రాంగణానికి విచ్చేసి కోర్టు ప్రాంగణం మొత్తం తిరిగి త్వరలో రెవిన్యూ డిపార్ట్మెంట్ తో మాట్లాడి సమన్వయ సమావేశంలో అడ్డంకులు తొలగిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గురజాల అసోసియేషన్ ఆధ్వర్యంలో శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావుకు పూలమాలలు దృశ్యాలతో సత్కరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోటా శ్రీనివాసరావు, జనరల్ సెక్రటరీ కత్తి చలమరాజు, సీనియర్ నాయకులు కరణం కాశీ విశ్వనాథం, బి ఎన్ వి హనుమంతరావు, ఏపీపీ సూర్యరాజు, వైస్ ప్రెసిడెంట్ చీతిరాల కోటేశ్వరావు, తోపాటు న్యాయవాదులు పాల్గొన్నారు.



## పంటలకు
# నష్టపరిహారాన్ని అందజేయాలి

**దుగ్గిరాల ,మేజర్ న్యూస్:** గత ప్రభుత్వం పంటల ఇన్సూరెన్స్ పథకమును కూటమి ప్రభుత్వం రద్దుచేసిందని , ప్రకటించిన మద్దతు ధరకు ధాన్యమును, కొనుగోలు చేయాలని, తుఫాన్ వల్ల దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారాన్ని అందజేయాలని, డ్రైనేజీ వ్యవస్థని పునరుద్ధించాలని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో కోరారు. ఈ సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జొన్న శివశంకర్ మాట్లాడుతూ వ్యవసాయానికి సంబంధించి దుగ్గిరాలలో సబ్ స్టేషన్ ఏర్పాటు చేసి విద్యుత్ నుసరఫరా చేయాలని అన్నారు .వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జెట్టి బాలరాజు మాట్లాడుతూ కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందజేసి, ,బ్యాంకు రుణాలు అందజేయాలని, రైతు భరోసా కింద నగదు అందజేయాలని కోరారు .ఉపాధి హామీ కూలీలకు పనులు కేటాయించాలని, పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో వై బ్రహ్మేశ్వర రావు, జి. యోహాను, ఎం.. యోగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పలపాడు శివాలయంలో ఘనంగా
# కార్తీక పౌర్ణమి వేడుకలు

**వెల్దుర్తి, మేజర్ న్యూస్:** వెల్దుర్తి మండలం, ఉప్పలపాడు గ్రామంలో గల ప్రసిద్ధ శ్రీ బుగ్గమల్లయ్య స్వామి ఆలయంలో బుధవారం కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుండి స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకారాలు జరిపారు. ఆలయ పూజారి మేడిపల్లి లక్ష్మీ నరసింహ మూర్తి మాట్లాడుతూ %-% “భక్తుల సంకల్పసిద్ధి కోసం ప్రత్యేక పూజలు చేపట్టాం. రాత్రి 7 గంటల 30 నిమిషాలకు 62 అడుగుల ఎత్తైన జ్వాలాతోరణం ఏర్పాటు చేయనున్నాం. ఈ జ్వాలాతోరణ దర్శనం ద్వారా భక్తులకు సకల పాప దోష నివారణ కలుగుతుందని” తెలిపారు. వేడుకల సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తుల సందోహంతో కిక్కిరిసింది. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు పులిహోర, పాయసం వంటి ప్రసాదాలను పంపిణీ చేశారు.





## చిలువూరులో పొలంబడి కార్యక్రమం

**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** దుగ్గిరాల మండల పరిధిలోని చిలువూరు గ్రామంలో ఎంఎఒ ఆర్ విజయబాబు ఆధ్వర్యంలో ఉత్తమ యాజమాన్య పద్ధతుల పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ కార్యక్రమంలో వరి పొలం పరిసరాలు, విశ్లేషణ రైతులతో చేయించి, దీని ఆధారంగా రసాయన పురుగుమందులు ఉపయోగించేలా రైతులు ప్రయోగాత్మకంగా శిక్షణ పొందారు .తదనంతరం విజయబాబు మాట్లాడుతూ రైతులు పురుగుమందుల యొక్క హాని కారక మందుల తీవ్రత గుర్తులు తెలియజేశారు .మానవ శరీరంపై పురుగుమందుల ప్రభావం , తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేస్తూ పొలంబడి కిట్లు రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిలువూరు మాణిక్యం, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తోటకూర సీతారామయ్య , విస్తరణాధికారి ప్రజ్ఞాన్ బాబు ,దుగ్గిరాల మండలంలోని గ్రామ వ్యవసాయ ఉద్యాన సహాయకులు ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ హితులను సత్కరించిన కౌండిన్య ఐఏఎస్ అకాడమీ




**గుంటూరు కలెక్టరేట్ మేజర్ :** దశాబ్దాల కాలంగా సమాజంలో ఆరోగ్య, ఆర్థిక ఆధ్యాత్మిక రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్న సమాజ హితులను కౌండిన్య ఐఏఎస్ అకాడమీ ఘనంగా సత్కరించింది. ఈనెల 5వ తేదీ గుంటూరు సమీపంలోని వెనిగండ్ల గ్రామం నందు కౌండిన్య ఐఏఎస్ అకాడమీ ప్రాంగణంలో జరిగిన సభకు కౌండిన్య ఐఏఎస్ అకాడమీ వ్యవస్థాపకులు డా౹౹ ఇ.వి నారాయణ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ గత 20 సంవత్సరాలుగా డా౹౹ ఇ.వి.నారాయణ నేతృత్వంలో కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ 2.50 కోట్ల స్కాలర్ షిప్ లను ప్రతిభ గల పేద విద్యార్థులకు అందించడం హర్షణీయమన్నారు. ఐదేళ్ల క్రితం ప్రారంభమైన కౌ%శీ%డిన్య ఐఏఎస్ అకాడమీ 7 కోట్లకు పైగా దాతల నుండి విరాళాలను సేకరించి ప్రశాంత వాతావరణం లో నైపుణ్యాలను అభివృద్ధిపరిచి పేద ప్రతిభ గల విద్యార్థులకు పోటీ పరీక్షలకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. కౌండిన్య ఐఏఎస్ అకాడమీ వ్యవస్థాపకులు డా. ఇ.వి. నారాయణ ప్రసంగిస్తూ గత 20 సంవత్సరాలుగా కోట్లాది రూపాయలను విరాళంగా అందించి ప్రతిభ గల పేద విద్యార్థులకు తోడ్పాటును అందిస్తున్న దాతలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గత రెండు దశాబ్దాలకు పైగా గుంటూరు నగరంలో ఎస్.హెచ్.ఓ ద్వారా ఆరోగ్య సేవలను అందిస్తూ ఇటీవల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ గుంటూరు నగర అధ్యక్షులుగా ఎంపికైన డా౹౹ టి. సేవ కుమార్ ను ఇటీవల డి.ఎస్.పి.గా పదోన్నతి పొందిన చిలకా చంద్రమౌళిని, వడ్లమూడి క్వారీ బాల కోటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ గా రాష్ట్ర ప్రభుత్వం చే ఎంపిక చేయబడిన అనంత లక్ష్మీనారాయణ ను, యుక్త వయసులోనే అభయ హస్త ఫైనాన్షియల్ సర్వీసెస్ ను ప్రారంభించి ఆర్థిక సలహాలను అందిస్తున్న సింహాద్రి నాగ వెంకట శివప్రసాద్ లను కౌండిన్య ఐఏఎస్ అకాడమీ సభ్యుల చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టి.జె.పి.ఎస్ కళాశాల విశ్రాంత ఆచార్యులు వి. సింగారావు, డా. పోతురాజు శ్రీనివాసులు, జనచైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. ధనుంజయ రెడ్డి, ట్రస్ట్ సభ్యులు వాకా రాంగోపాల్ గౌడ్, వడ్డే కుంట సుబ్బారావు, బొబ్బిళ్ళ వెంకటేశ్వరరావు, డి.సత్యనారాయణ, తాతా సాంబశివరావు, వీరంకి రంగారావు తదితరులు పాల్గొన్నారు.



## దైద అమరలింగేశ్వర స్వామి గుడిలో శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పూజా కార్యక్రమం

**గురజాల మేజర్ న్యూస్:** పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం గురజాల మండలం దైద బిలం నందు కొలువైయున్న “శ్రీ అమరలింగేశ్వర స్వామి దేవాలయం” నందు కార్తీక మాసం “కార్తీక పౌర్ణమి” సందర్భంగా గురజాల శాసనసభ్యులు శ్రీ యరపతినేని శ్రీనివాసరావు పూజా కార్యక్రమాల్లో పాల్గొనటం జరిగింది.

# శివనామ స్మరణతో మారుమోగిన కాకాని శివాలయం





**పెదకాకాని మేజర్ న్యూస్ :** బుధవారం కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా పెదకాకానిలో వేంచేసి ఉన్న శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వారి ఆలయానికి భక్తులు పోటెత్తారు భక్తుల శివనామ స్మరణతో కాకాని శివాలయం మార్మోగింది పౌర్ణమి నాడు పరమశివుని దర్శించుకోవడానికి భక్తజన సందోహం ఆలయానికి విచ్చేయడంతో ఆలయం ఒక దశలో కిక్కిరిసిపోయింది దేవస్థానములో వేకువజామున నుండే భక్తులు యజ్ఞాలబావి వద్ద కార్తీక పుణ్య స్నానములు ఆచరించి భక్తి శ్రద్ధలతో ఆలయ ప్రాంగములో ప్రదక్షణలు చేసి కార్తీకమాస దీపారాధనలు చేసుకున్నారు. శ్రీ మల్లేశ్వరస్వామి వారికి ప్రత్యేక అభిషేకములు జరిపించుకున్నారు. భక్తులకు ఏ విధమైన అసౌకర్యములు కలుగకుండ ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. క్యూ లైనులు ద్వారా భక్తులకు స్వామి వారి దర్శనము తర్వితగతిన అయ్యే విధముగా క్యూలైనులు నడిపారు. ఆలయ శానిటేషన్ విషయమై ఎప్పటికప్పుడు ప్రత్యేక శద్ధ వహించారు. శ్రీ స్వామి వారి అన్నప్రసాదము భక్తులు స్వీకరించారు. క్యూలైనులలో భక్తులకు ఉచితముగా పాలు, మజ్జిగ, త్రాగునీరు దేవస్థానము వారు అందించినారు. కార్తీక పౌర్ణమికి ప్రత్యేక ప్రత్యేక ఏర్పాట్లలో భాగంగా భక్తుల రద్దీ దృష్ట్యా మధ్యాహ్నం వరకు ఆలయ ప్రాంగములో వాహన పూజలు నిలుపుదల చేశారు పరమశివునికి అత్యంత ప్రీతికరమైన కార్తీక పౌర్ణమి పర్వదినము దృష్ట్యా భక్తుల సౌకర్యార్ధము ప్రత్యేక ఏర్పాట్లు భక్తులకు శ్రీ స్వామి వారి దర్శనము తర్వితగతిన దర్శించుకొనుటకు ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాట్లు మరియు క్యూ లైన్లలో ఉన్న భక్తులకు త్రాగు నీరు, మజ్జిగ మరియు పాలు ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకున్నారు భక్తుల రద్దీ దృష్ట్యా శాంతి భద్రతలు నిమిత్తం పోలీసుశాఖ వారిని మరియు



అగ్నిమాపకశాఖ, పంచాయితీశాఖ, ఆరోగ్యశాఖల సిబ్బంది సేవలు అందించారు బుధవారము సాయంత్రం పౌర్ణమి పర్వదినమున ఆలయ ప్రాంగణములో కోటి దీపోత్సవము, జ్వాలా తోరణము కార్యక్రమము నిర్వహించారు. కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా బుధవారం పెదకాకానిలోని శ్రీ భ్రమరాంబ మల్లేశ్వరస్వామి దేవాలయాన్ని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డా. హరి జవహర్ లాల్ దంపతులు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పాలకమండలి ఉప కమిషనర్ గోగినేని లీలా కుమార్ దంపతులకు స్వాగతం పలికి పూజలు, అనంతరం స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దేవాలయ వేదపండితులు వారికి వేదాశీర్వచనాలు చేశారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్ ఎస్పీ




**పెదకాకాని మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన పెదకాకాని లో గల శంకర కంటి ఐ హాస్పిటల్ నందు ఈ నెల 9వ తేదీన ముఖ్యమంత్రి పర్యటన ఖరారు అవడంతో గుంటూరు జిల్లా కలెక్టర్ అన్సా రీ జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ బుధవారం పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు ఈ సందర్భంగా శంకర కంటి ఆసుపత్రి యూనిట్ ఇంచార్జ్ త్రిపుర శంకర కంటి ఆసుపత్రి ప్రతినిధులు ముఖ్యమంత్రులు పర్యటన ఏర్పాట్లను కలెక్టర్ ఎస్పీలకు వివరించారు శంకర కంటి ఆసుపత్రి ఆవరణలో నూతనంగా నిర్మించిన శంకర కంటి ఆసుపత్రి నూతన బ్లాక్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతులమీదుగా ఈ నెల 9వ తేదీన ప్రారంభోత్సవం నిర్వహించనున్నారు పర్యటనకు సంబంధించి షెడ్యూలు ఏర్పాట్లు పార్కింగ్ ప్రదేశాలు వీఐపీ గ్యాలరీ సమావేశ మందిరం వంటి ఏర్పాట్లను కలెక్టర్ ఎస్పీ పరిశీలించారు అనంతరం స్థానిక అధికారులతో సమావేశమై పర్యటన రోజున తీసుకోవలసిన క్షేత్రస్థాయి ఏర్పాట్లు బందోబస్తు గురించి చర్చించారు కార్యక్రమంలో అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.



# మహాత్మా గాంధీ కూరగాయల మార్కెట్ కాంప్లెక్స్ లోకి చైర్ పర్సన్, కమిషనర్ ఛాంబర్లు

**తెనాలి, మేజర్ న్యూస్ :** ప్రస్తుతం ఉన్న మున్సిపల్ కార్యాలయాన్ని పునః నిర్మాణం చేయాల్సి ఉన్నందున మున్సిపల్ చైర్ పర్సన్, కమిషనర్ చాంబర్లను బుధవారం మహాత్మా గాంధీ కూరగాయల మార్కెట్ భవనంలోకి మార్పు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పూజా కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక రమేష్ కమిషనర్ రామా అప్పలనాయుడు పాల్గొని నూతన చాంబర్లను ప్రారంభించారు. కార్యక్రమంలో మునిసిపల్ కౌన్సిలర్లు, అధికారులు మరియు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విజ్ఞాన్స్ యూనివర్సిటీ కొత్త చాన్స్‌లర్‌గా డాక్టర్ పావులూరి సుబ్బారావు బాధ్యతలు స్వీకరణ




గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : గుంటూరు జిల్లా వడ్లమూడిలోని విజ్ఞాన్స యూనివర్సిటీకి కొత్త చాన్స్‌లర్‌గా ప్రముఖ శాస్త్రవేత్త, అంతరిక్ష రంగంలో విశిష్ట సేవలందించిన డాక్టర్ పావులూరి సుబ్బారావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఆయన హైదరాబాద్‌లోని అనంత్ టెక్నాలజీస్ లిమిటెడ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా ఉన్నారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ స్పేస్ అకాడమీ అధ్యక్షుడు, ఉత్తరప్రదేశ్ ఎకనామిక్ కౌన్సిల్ సభ్యుడు వంటి పలు కీలక హోదాలలో ఉన్నారు. డాక్టర్ సుబ్బారావు ఆంధ్రప్రదేశ్‌లోని గోవాడ గ్రామానికి చెందినవారు. సంప్రదాయ రైతు కుటుంబంలో జన్మించిన ఆయన చిన్ననాటి నుంచే క్రమశిక్షణ, కృషి, విద్యాపట్ల ఆసక్తితో ఎదిగి, ఉన్నత విద్య అనంతరం ఇస్రోలో 15 సంవత్సరాలు శాస్త్రవేత్తగా సేవలందించారు. ఆయన జీవితం స్వామి వివేకానంద బోధనలతో ప్రభావితమై దేశభక్తి, అంకితభావం, సాహసం వంటి విలువలను ప్రతిబింబిస్తోంది. 1993లో ఆయన స్థాపించిన అనంత్ టెక్నాలజీస్ లిమిటెడ్ సంస్థ భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)కు కీలక భాగస్వామిగా, దేశీయంగా అనేక అంతరిక్ష వ్యవస్థలను రూపొందిస్తోంది. ఇప్పటివరకు 107 ఉపగ్రహాలు, 87 లాంచ్ వాహనాల తయారీ, సమీకరణ, పరీక్షలలో భాగస్వామ్యమైంది. చంద్రయాన్, ఆదిత్య, ఎస్పీఏడీఈఎక్స్ వంటి మిషన్ల విజయాలలో కీలక పాత్ర పోషించింది. ఈ సంస్థ రూపొందించిన ప్రతి వ్యవస్థ 100% విజయవంతం కావడం, సంస్థ నాణ్యత ప్రమాణాలకు నిదర్శనం. డా. పావులూరి సుబ్బారావు దేశ స్వయం సమృద్ధి పట్ల నిబద్ధతతో, తెలంగాణ, కర్ణాటక, కేరళ రాష్ట్రాల్లో పరిశోధనా సదుపాయాలను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం భారత సరిహద్దు భద్రత కోసం ఉపగ్రహ ఆధారిత ఇంటెలిజెన్స్, సర్వైలెన్స్ వ్యవస్థలు అభివృద్ధి చేస్తున్నారు. ఉపగ్రహ దృశ్యాల ఆధారంగా పట్టణ ప్రణాళిక, ప్రకృతి విపత్తుల నిర్వహణ, వనరుల ప్రణాళిక, పైపులైన్ డిజైన్ వంటి సామాజిక సేవా ప్రాజెక్టులను కూడా ప్రారంభించారు. అంతేకాకుండా దేశంలోని దూరప్రాంతాలకు ఇంటర్నెట్ కనెక్టివిటీ అందించేందుకు కూడా కృషి చేస్తున్నారు. విద్యా సేవా దృక్పథంతో ఏకల్ గ్లోబల్ ట్రస్టీగా, ఏకల్ అభియాన్ సౌత్ ఇండియా మెంటర్‌గా, గిరిజనులు, ఆదివాసీలకు ప్రాథమిక విద్య అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. భారత ప్రభుత్వంనుంచి భాస్కర అవార్డు సహా అనేక జాతీయ పురస్కారాలు అందుకున్నారు. 2023లో విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఆయనకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసి గౌరవించింది. చాన్స్‌లర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం డాక్టర్ పావులూరి సుబ్బారావు మాట్లాడుతూ %–% “ విశ్వవిద్యాలయాలు కేవలం విద్యాపరమైనవిగా మాత్రమే కాక, పరిశ్రమాత్మక దృక్పథం కలిగినవిగా కూడా ఉండాలన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరింత ఉన్నత స్థాయికి చేర్చడం నా లక్ష్యం. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, నైపుణ్యాల పెంపు, విలువాధారిత విద్యకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తాను. విద్యా విలువలు, పరిపాలన పారదర్శకత, పరిశోధన ప్రోత్సాహం, విద్యార్థుల అభివృద్ధి అనే నాలుగు స్తంభాలపై యూనివర్సిటీ ఎదుగుదల సాధిస్తాం,” అని అన్నారు. విశ్వవిద్యాలయం విద్యా, పరిశోధన, పరిశ్రమల భాగస్వామ్యాలలో ముందుండేలా చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. సమాజ అభ్యున్నతికి విజ్ఞాన్ యూనివర్సిటీ మాదిరిగా నిలుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ. నాగభూషణ్, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, మాజీ డీజీపీ, విజ్ఞాన్స్ వర్సిటీ అడ్వైజర్ డాక్టర్ మాలకొండయ్య, ఇంచార్జి రిజిస్ట్రార్ డాక్టర్ దిరిశాల విజయరాము, డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.




# స్వదేశీ వస్తువులనే వినియోగిద్దాం.. వికసిత భారత్ లక్ష్యం సాధిద్దాం

**బీజేపీ జిల్లా అధ్యక్షులు చెరుకూరు తిరుపతి రావు**

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ గుంటూరు పశ్చిమ ఏడవ మండలం లో కార్యక్రమంలో భాగంగా బుధవారం రాష్ట్ర అధ్యక్షులు పివి య న్ మాధవ్ పిలుపు మేరకు మండల ప్రవాస్ యోజన లో భాగంగా పార్టీ సంస్థ గత విషయాలు, వికసిత భారత్ కార్యక్రమంలోని భాగంగా స్వదేశీ వస్తువుల వినియోగాలు గురించి మండలంలోని గల ప్రతి వర్తక వ్యాపారస్తులకు గడపగడపకు కరపత్రాలు, స్టిక్కర్లు వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర నాయకులు కె వి సుబ్బారావు గుంటూరు జిల్లా అధ్యక్షులు చెరుకూరు తిరుపతి రావు, మండల అధ్యక్షులు గాలేటి బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి బజరంగ్ రామకృష్ణ, జిల్లా కార్యదర్శి వీర మణింద్ర, సీనియర్ నాయకులు అప్పిశెట్టి రంగా, తోట గోపి, రసూల్ , ఎర్రం శెట్టి మురళి, గాలేటి రసూల్ బి, ఐ సాయి కృష్ణ, గోపి సాంబశివరావు, అంతరాజు శ్రీనివాస్, మామిడి వెంకటేశ్వరరావు, జె దుర్గా భవాని, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మహిళలకు స్వయం సహాయక సంఘాల రుణాలతో ఆర్థిక సాయం

### జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** మహిళలకు స్వయం సహాయక సంఘాల ద్వారా బ్యాంకు లింకేజీ రుణాలతో అందించే ఆర్థిక సహాయంతో స్వయం ఉపాధి పథకాలను ఏర్పాటు చేసుకొని జీవనోపాదులను మెరుగుపరుచుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా సూచించారు. బుధవారం ఫిరంగిపురం మండలం అమీనాబాద్ గ్రామంలోని కొండవీటి బజార్ లో స్వయం సహాయక సంఘాల సభ్యులు బ్యాంకు లింకేజీ రుణంతో ఏర్పాటు చేసుకున్నబ్యాంకు లింకేజీ రుణాలతో అందించే ఆర్థిక చిరు వ్యాపార దుకాణాలను పరిశీలించారు. వ్యాపార నిర్వహణ వల్ల పొందుతున్న ఆదాయ వివరాలను, జీవనోపాదుల మెరుగుదల అంశాలను దుకాణాల నిర్వాహకులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. అమీనాబాద్ గ్రామ సచివాలయంలో జరిగిన స్వయం సహాయక సంఘాల సభ్యుల గ్రామ సమైఖ్య సమావేశంలో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళా సాధికారిక లక్ష్యంగా మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు స్వయం ఉపాధి కోసం అనేక పథకాల ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్నారన్నారు. వీటిని మహిళలు సక్రమంగా సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలన్నారు. స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా అందించే ఆర్థిక సహాయాలు క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు జరిగేలా నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు వారి పిల్లలను ఉన్నత చదువులు చదివించటం మంచి పరిణామం అని అభినందించారు. ఆడపిల్లలకు బాల్యవివాహాలు చేయకుండా వారు స్వతంత్రంగా జీవించేలా విద్యతోపాటు, ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. స్వయం సహాయక సంఘ సభ్యులు ఈ విషయాలను వారి కుటుంబాలతో పాటు సమాజంలోని ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు. మహిళలు స్వయం సమృద్ధి అయితే కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని తద్వారా, సమాజం, గ్రామాలు, మండలాలు, జిల్లా, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. మహిళలకు అపారమైన శక్తి ఉందని, ప్రభుత్వం అందిస్తున్న సహకారాలు సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి పథకాల ద్వారా ఆర్థిక అభివృద్ధి సాధించి స్వర్ణాంధ్ర విజన్ 2047 లో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. డిఆర్డిఏ పీడీ విజయలక్ష్మి మాట్లాడుతూ ఫిరంగిపురం మండలంలోని స్వయం సహాయక సంఘాల్లోని మహిళా రైతులకు మునగ సాగుకు ఉపాధి హామీ పథకం ద్వారా ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు. మునగాకు పొడిని తయారు చేసే మిషనరీని సెర్ప్ ఆర్థిక సహాయంతో మహిళా ఎఫ్ పీ ఓ కు మంజూరు చేయడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా మునగ సాగు చేసే రైతులకు విత్తనాలను పంపిణీ చేశారు. తొలుత జిల్లా కలెక్టర్ అమీనాబాద్ గ్రామంలో ఇటీవల తుఫానుకు నష్టం జరిగిన పత్తి పంటలను



పరిశీలించి, రైతులతో మాట్లాడి నష్టాలు వివరాలను తెలుసుకున్నారు. అమీనాబాద్ నుంచి కొండవీటి ఘాట్ రోడ్డు వరకు నిర్మిస్తున్న ఆర్ అండ్ బి రహదారిని పరిశీలించారు. రహదారి నిర్మాణానికి పెండింగ్ లో ఉన్న భూ సేకరణను వెంటనే పూర్తి చేయాలని రెవిన్యూ అధికారులకు సూచించారు. వేమవరం గ్రామం వద్ద ఉన్న ఎన్ ఎస్ బ్రాంచ్ కెనాల్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఫిరంగిపురం, అమీనా బాద్ లో రైతులు పొలాల మధ్య రహదారిని అభివృద్ధి చేయాలని, పలువురు గ్రామస్తులు సామాజిక భద్రతా పెన్షన్లు, రేషన్ కార్డులు, ఇంటి స్థలాలు సమస్యలపై అందించిన అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సంబంధి శాఖల అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డ్వామా పీడీ శంకర్, జిల్లా పంచాయతీ అధికారి సాయికుమార్, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ కళ్యాణ్ చక్రవర్తి, ఇరిగేషన్ ఎస్ఈ వెంకటరత్నం, ఆర్డీవో శ్రీనివాసులు, తహసిల్దార్ ప్రసాదరావు, ఎంపీడీవో శివ సుబ్రహ్మణ్యం, పంచాయతీ, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



### చినరావూరు పార్కును పరిశీలించిన

## మున్సిపల్ కమిషనర్

**తెనాలి, మేజర్ న్యూస్ :** మునిసిపల్ కమీషనర్ రామ అప్పల నాయుడు చిన్నరావూరు లోని సత్యనారాయణ లేక్ వ్యూ పార్క్ ను బుధవారం పరిశీలించారు. పార్క్ యొక్క పనితీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పార్కులో ఫౌంటెన్, ఆట వస్తువులను పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు జారీ చేసినారు. ఈ సందర్భంగా కమిషనర్ అప్పలనాయుడు మాట్లాడుతూ పార్క్ కు వచ్చే సందర్శకులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పార్క్ లో పనిచేసే సిబ్బంది సమయపాలన పాటించాలని మొక్కల సంరక్షణ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పార్క్ లో ఉన్న ఓపెన్ జిమ్మును సక్రమంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో పార్క్ సిబ్బంది శేషుబాబు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నిజమైన ప్రజానాయకుడు లోకేష్

### - ఎమ్మెల్యే జూలకంటి

**వెల్దుర్తి, మేజర్ న్యూస్:** కష్టం చెప్పుకుంటే కరిగిపోయే మనసు ఒకటి ఉందన్న నమ్మకమే ప్రజలను ప్రజాదర్బారుకు తీసుకొస్తోంది. లోకేష్ కి చెప్పుకుంటే కష్టం తీరినట్టే అన్న భరోసా జనాల్లో ఉందని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి సోషల్ మీడియా ద్వారా తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజాదర్బారులో ప్రజల బాధలు ఆవేదనగా విన్న మంత్రి లోకేష్ మానవతా హృదయాన్ని జూలకంటి ప్రశంసించారు. కన్నీళ్ళతో నిండిన పేదల కళ్ళలో ఆనందభాష్పాలు తెప్పించే అవకాశం తనకు దొరకడమే మహా భాగ్యంగా భావించే అసలైన ప్రజా నాయకుడు లోకేష్ అని, ప్రజలతో అనుబంధం, వారికి అండగా నిలవాలనే తపన ఆయనలో ప్రత్యేకత అని ఎమ్మెల్యే జూలకంటి తెలిపారు. ప్రజల సమస్యలు పరిష్కరించడమే కాక, ఆశాకిరణం చూపిస్తున్న లోకేష్ నాయకత్వం వల్ల తెలుగుదేశం పట్ల ప్రజల్లో విశ్వాసం మరింత బలపడుతోందని జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు.





### మృతుడి కుటుంబానికి రూ.5 లక్షల చెక్కు అందజేత

**గురజాల మేజర్ న్యూస్ :** రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన టిడిపి క్రియాశీలక సభ్యుడు గురజాల మండలం గోగులపాడు చెందిన గోవిందరాజు ఎంద్ర కుటుంబ సభ్యులకు బుధవారం ఎమ్మెల్యే ఎరపతినేని శ్రీనివాసరావు పార్టీ తరపున. రూ.ఐదు లక్షల చెక్కు అందించారు. పార్టీ జెండా మోసే ప్రతి ఒక్క కార్యకర్తకు టిడిపి అండగా ఉంటుందని శ్రీనివాసరావు అన్నారు. ఆయన వెంట పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### స్కేటింగ్‌లో హాశిష్, లిఖిత్‌లకు బ్రొంజ్ మెడల్స్



**మంగళగిరి, మేజర్ న్యూస్:** విశాఖపట్నం శివాజీ పార్క్ లో ఆంధ్రప్రదేశ్ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ అండ్ విశాఖపట్నం జిల్లా రోలర్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల రెండవ తేదీ నుంచి ఐదవ తేదీ వరకు జరిగిన 37వ డిస్ట్రిక్ట్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ కమ్ సెలక్షన్ ట్రయల్స్ లో తాడేపల్లి డోలాస్ నగర్ కు చెందిన మెరుగుపాల హాశిష్, లిఖిత్ లు మూడు బ్రొంజ్ మెడల్స్ సాధించారు. గుంటూరు జిల్లా నుంచి మెరుగుపాల ఆశిష్, లిఖిత్, కుసుమ దియాశ్రీ పోటీలలో పాల్గొన్నారు. తాడేపల్లి డోలాస్ నగర్ కు చెందిన హాశిష్, లిఖిత్ బ్రొంజ్ మెడల్స్ సాధించారు. 12 నుండి 15 సంవత్సరాల విభాగంలో హాశిష్, ఆర్టిస్టిక్ స్కేటింగ్ విభాగంలో ఫ్రీ స్టైల్, ఇన్ లైన్, సోలో డాన్స్ పోటీలలో తలపడి మూడు బ్రొంజ్ మెడల్స్ సాధించాడు. 6 నుంచి 8 సంవత్సరాల విభాగంలో లిఖిత్, ఫిగర్, సోలో డాన్స్, ఫ్రీ స్టైల్ స్కేటింగ్ పోటీలలో తలపడి మూడు బ్రొంజ్ మెడల్స్ సాధించాడు. ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ రిఫరీ పవన్ కుమార్ చేతుల మీదుగా హాశిష్, లిఖిత్ మెడల్స్ అందుకున్నారు. మెడల్స్ అందుకున్న హాశిష్, లిఖిత్ లను జిల్లా ఫ్లైయింగ్ బర్డ్స్ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ చైర్మన్ థామస్, అధ్యక్షులు శ్రీకాంత్, ట్రెజరర్ హరిబాబు, వైస్ ప్రెసిడెంట్ నీలిమ అభినందించారు.

## ఏ.యెన్.యూ టేబుల్ టెన్నిస్ విన్నర్ ఆర్.వి.ఆర్



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** జాతీయ స్థాయిలో రాణించే లక్ష్యంతో విద్యార్థులు క్రీడాస్ఫూర్తిని కొనసాగించాలని, త్వరలో చెన్నైలో జరగనున్న సౌత్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్‌లో ఏ.యెన్.యూ జట్టు తరుపున ఆడేందుకు తమ కళాశాల విద్యార్థులు ఎంపిక కావడం గర్వకారణమని ఆర్.వి.ఆర్ %డ% జె.సి. ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షులు డా.రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. మద్దినేని ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు. ఇటీవల ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నిర్వహించిన అంతర్ కళాశాలల టేబుల్ టెన్నిస్ (మెన్స్) టోర్నమెంట్‌లో ఆర్.వి.ఆర్ %డ% జె.సి. ఇంజనీరింగ్ కళాశాల జట్టు విన్నర్ ట్రోఫీని కైవసం చేసుకోవడంతో పాటూగా ఈ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరచిన బి. రారాజు, యెన్.నరసింహారావు, వి.విజయేంద్ర, పి.జి.ఎల్. కౌస్తుభ విద్యార్థులు ఏ.యెన్.యూ జట్టులో స్థానం సంపాదించి, త్వరలో చెన్నైలో జరగనున్న సౌత్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్‌లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా విజేతలను బుధవారం నాడు కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ, కళాశాల సిబ్బంది అభినందించారు. విద్యతో పాటు క్రీడల్లో కూడా ప్రావీణ్యం సాధించడం ద్వారా విద్యార్థులు మానసిక ప్రశాంతతతో పాటు నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించుకుంటారని కళాశాల సెక్రటరీ %డ% కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ, ట్రెజరర్ డా.కొండబోలు కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. కొల్లా శ్రీనివాస్, కళాశాల అకడమిక్ అండ్ ఆర్%డ%డి డైరెక్టర్ డా.కె.రవీంద్ర, కళాశాల ఫిజికల్ డైరెక్టర్స్ డా.పి.గౌరీ శంకర్, డా.ఎమ్. శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చెంచుల నివాసాల్లో వసతుల కల్పన కోసం అటవీ శాఖ అనుమతులు పొందండి

## అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా







**పల్నాడు జిల్లా మేజర్ న్యూస్ :** పీఎం జన్ మన్ పథకం ద్వారా చెంచుల నివాసాల్లో 11 రకాల మౌలిక వసతుల కల్పన కార్యక్రమాలు వేగవంతం చేసేందుకు అటవీ శాఖ నుంచి అనుమతులు పొందాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అధికారులను ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్ లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో పీఎం జన్ మన్ పథకంపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో అటవీ ప్రాంతాల్లో తాగు నీటి పైప్ లైన్లు, మొబైల్ టవర్లు వంటి నిర్మాణాలకోసం అనుమతులు పొందే విధానాలపై అధికారులకు అవగాహన కల్పించారు. ఇప్పటికే మంజూరైన 763 ఇళ్ల నిర్మాణాలను మార్చి నాటికి పూర్తి చేసి తాగు నీటి పైప్ లైన్ ఏర్పాటు చేయాలన్నారు. 15 రోజుల్లోగా చెంచుల నివాసాల్లో సర్వే చేసి ఇళ్లు లేని కుటుంబాలు, తాగు నీటి సరఫరా పరిస్థితిపై నివేదికలు సమర్పించాలన్నారు. పీఎం జన్ మన్ కు కొనసాగింపుగా అమలు చేయనున్న డీఏ జువా (ధర్తీ అబా జన్ భాగీదారీ అభియాన్) పథకంలో భాగంగా గిరిజన నివాస ప్రాంతాల్లో 25 రకాల వసతుల కల్పన కోసం ప్రతిపాదనలు పంపించాలని అధికారులను ఆదేశించారు. మండల స్థాయిలో ఎంపీడీఓలు అన్ని శాఖలతో కమిటీ నిర్వహించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి కృష్ణ ప్రియ, శ్రీశైలం ఐటీడీఏ పీవో వెంకట శివ ప్రసాద్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 7న సి.యం పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్ - ఏ.తమీమ్ అన్సారియా



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** లాం ఆచార్య ఎన్.జి.రంగా విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ఈ నెల 7వ తేదీన ప్రతిపాదిత రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పోలీస్ సూపరింటెండెంట్ వకుల్ జిందాల్ తో కలసి జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా బుధవారం పరిశీలించారు. ఆచార్య ఎన్.జి.రంగా ట్రస్టు ఆధ్వర్యంలో పద్మ విభూషణ్ ఆచార్య ఎన్.జి.రంగా 125వ జయంతి ఉత్సవాలు జరుగుతున్నాయి. ఈ ఉత్సవాలలో ముఖ్యమంత్రి పాల్గొంటున్నట్లు ట్రస్టు సభ్యులు తెలిపారు. ఈ మేరకు వేదికను జిల్లా కలెక్టర్ సందర్శించారు. అదేవిధంగా ఈ నెల 9వ తేదీన పెదకాకాని మండలం కాకాని నగర్ లో శంకర నేత్రాలయ ఆసుపత్రిలో ఉన్న ముఖ్యమంత్రి పర్యటన నిమిత్తం ఏర్పాట్లను కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, ఆచార్య ఎన్.జి.రంగా విశ్వవిద్యాలయ అసోసియేట్ డీన్ డా.దుర్గా రావు, సంచాలకులు డా. పి.వి.వి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య పనులను పరిశీలించిన కమిషనర్ శ్రీనివాసులు





**గుంటూరు జిల్లా మేజర్ న్యూస్ :** స్వచ్ఛతలో ప్రతి పౌరుడి పాత్ర ఎంతో ముఖ్యమని, ప్రతి ఇంటి నుండి వచ్చే వ్యర్థాలను తడి, పొడి చెత్తగా వేరు చేసి ఇవ్వాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు కోరారు. బుధవారం కమిషనర్ రెడ్డిపాలెం, విజయపురి కాలనీ, అన్నపూర్ణ నగర్, హిమని నగర్, టెలికాం నగర్, రెడ్డిపాలెం, అరండల్ పేట ప్రాంతాల్లో పారిశుధ్యం, అభివృద్ధి పనులను పరిశీలించి, సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత రెడ్డిపాలెంలో స్థానికులతో మాట్లాడుతూ వ్యర్థాలను వేరు చేయడం ద్వారా రీసైక్లింగ్, కంపోస్టింగ్ వంటి పద్ధతులు సులభమవుతాయని, తద్వారా నగరంలో చెత్త నిల్వ సమస్యలు తగ్గుతాయన్నారు. ప్రజారోగ్య కార్మికులు కూడా తమకు కేటాయించిన మైక్రో ప్యాకెట్ల వారీగా అన్ని ఇళ్ల నుండి నూరు శాతం చెత్త సేకరణ చేయాలన్నారు. చెత్త సేకరణ విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని పర్యవేక్షణ మెరుగ్గా చేయాలని శానిటేషన్ కార్యదర్శులు, ఇన్స్పెక్టర్లకు స్పష్టం చేశారు. అనంతరం అరండల్ పేట మెయిన్ రోడ్ లో డ్రైన్ భవన వ్యర్థాలతో నిండి ఉండడం గమనించి తక్షణం తొలగించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పలు ప్రాంతాల్లో అభివృద్ధి పనులను ఎం.బుక్ మేరకు పరిశీలించి, పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా పనులు ప్రారంభం నుండి మెరుగైన పర్యవేక్షణ చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పనులు పూర్తైన వెంటనే నిర్దేశిత విధానంలో ఎం.బుక్ రికార్డ్ చేయాలన్నారు. పర్యటనలో డిఈఈ రమేష్, ఎస్ఎస్ లు ప్రసాద్, బజాక్, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# నవంబర్ 10న సిపి బ్రౌన్ 227వ జయంతి సభ - జన చైతన్య వేదిక





**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ఆంధ్ర భాషోద్ధారకులు, తెలుగు సూర్యుడిగా ప్రసిద్ధి గాంచిన సిపి బ్రౌన్ 227 వ జయంతి సభను ఈనెల 10వ తేదీ ఉదయం 10 గంటలకు గుంటూరు లోని విజ్ఞాన్ నిరులా మహిళ ఇంజనీరింగ్ కళాశాల లో నిర్వహిస్తున్నట్లు జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి పేర్కొన్నారు. గుంటూరులోని జనచైతన్య వేదిక హాలులో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ సిపి బ్రౌన్ బ్రిటిష్ ఉన్నతాధికారిగా కొనసాగుతూ తెలుగు భాష అభివృద్ధికి అత్యున్నత సేవలను అందించారని, వేమన పద్యాలను సేకరించి, ప్రచురించి ప్రాచుర్యంలోకి తెచ్చారని, అవివాహితుడుగా కొనసాగుతూ 1884 డిసెంబర్ 12న మరణించేంత వరకు తెలుగు భాష వెలుగులను ప్రపంచ వ్యాప్తంగా విస్తరింప చేశారని, తొలి తెలుగు శబ్ద కోశమును ప్రచురించారని, 1840 లో తెలుగు వ్యాకరణమును రచించారని గుర్తు చేశారు. సిపి బ్రౌన్ సేవలకు గుర్తుగా కడపలో స్మారక గ్రంథాలయం కొనసాగుతుందన్నారు. తొలి తెలుగు బైబిల్ ను ప్రచురించారని తెలుగు-ఇంగ్లీష్, ఇంగ్లీష్-తెలుగు నిఘంటువుల ను రచించి ప్రచురించినారని వివరించారు. మహనీయులు సిపి బ్రౌన్ 227వ జయంతి సభకు ముఖ్యఅతిథిగా నరసరావుపేట లోక్ సభ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, ప్రధాన వక్తలుగా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పూర్వ ఆచార్యులు ప్రొఫెసర్ జి.కృపాచారి, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీతలు డా.పాపినేని శివశంకర్, పెనుగొండ లక్ష్మీనారాయణ లు ప్రసంగిస్తారని ప్రముఖ అభ్యుదయ గాయకులు పి.వి రమణ చే దేశభక్తి గీతాలాపన జరుగుతుందని తెలిపారు. తెలుగు భాష అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఆంధ్ర భాషోద్ధారకుడు చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ 227వ జయంతి సభను జయప్రదం చేయవలసిందిగా కోరారు.

# కార్మిక వర్గ దృక్పథమే మా లక్ష్యం

## - ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి



**గుంటూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్ :** కార్మిక వర్గ దృక్పథంతో ముందుకు సాగడమే తమ కర్తవ్యమని శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి వెల్లడించారు. మాజీ ముఖ్యమంత్రి, తమ నాయకుడు వైయస్ జగన్ తమకు నేర్పిన సిద్ధాంతం అదేనని ఆయన స్పష్టం చేశారు. శ్రీ భజరంగ్ జూట్‌మిల్ కార్మికుడైన మాతంకి స్టాలిన్ బాబు అనారోగ్యంతో బాధపడుతూ ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి వెంటనే ఆసుపత్రికి వెళ్లి అతడిని పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. అతని కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ స్టాలిన్ బాబు శ్రీ భజరంగ్ జూట్‌మిల్లులో క్రియాశీలకమైన కార్మికుడని పేర్కొన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి స్ఫూర్తితో 1996లో తాను వ్యవస్థాపక అధ్యక్షునిగా కార్మిక సంక్షేమ జూట్‌మిల్ వర్కర్స్ యూనియన్ (రిజిస్టర్ నెంబర్ 1862/1996) ఏర్పాటు చేసిన నాటి నుంచి 2004, 2009 సంవత్సరాలలో ప్రభుత్వ కార్మిక శాఖ నిర్వహించిన కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో గెలుపు వరకు తన వెన్నంటే నిలిచారని వివరించారు. ఆయన పూర్తిగా కుదుటపడి సంపూర్ణ ఆరోగ్యవంతుడిగా మారాలని ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ బత్తుల దేవానంద్, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పరిశపోగు శ్రీనివాసరావు, జూట్‌మిల్ కార్మికులు గాదిదపాటి కోటేశ్వరరావు, కర్రి సాంబశివరావు, దాసరి మోషే, పార్టీ నేతలు రెడ్డి కోటేశ్వరరావు, ఆలా కిరణ్, చిన్నా తదితరులు ఉన్నారు.

# రైల్వేస్టేషన్ లో గుర్తుతెలియని వ్యక్తి మృతి



**తెనాలి, మేజర్ న్యూస్ :** తెనాలి రైల్వే స్టేషన్ ఒకటో నంబరు ప్లాట్ ఫాంపై గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని జీఆర్పీ పోలీసులు బుధవారం గుర్తించారు. మృతుడి వయసు సుమారు 40 ఉంటుంది. ఆకుపచ్చ గళ్ల చొక్కా ధరించి ఉన్నాడు. రొమ్ముపై హార్ట్ సింబల్ ఆంగ్లంలో ఆర్ బి అక్షరాల పచ్చబొట్టు ఉంది. మృతదేహాన్ని తెనాలి వైద్యశాల మార్చురీకి తరలించారు. జీఆర్పీ ఎస్ఐ వెంకటాద్రి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆచూకీ తెలిసిన వారు 7202707614 నంబరులో సంప్రదించాలన్నారు.

# కారు ఢీ కొని వృద్ధుడు మృతి



**తెనాలి, మేజర్ న్యూస్ :** కారు టైరు పగిలి అదుపుతప్పి వ్యక్తిని ఢీకొనడంతో మృతి చెందాడు. సేకరించిన వివరాల ప్రకారం రూరల్ గ్రామం కొలకలూరు బాపయ్యపేట సమీపంలో మెయిన్ రోడ్డుపై అదే ప్రాంతానికి చెందిన రాజవరపు సాంబయ్య(68) సైకిల్ పై వెళుతుండగా రోడ్డుపై వెళ్తున్న కారు టైరు పేలి అదుపుతప్పి సాంబయ్యను ఢీకొంది. ప్రమాదంలో తీవ్రగా గాయపడిన సాంబయ్యను మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# 10, 11న వాటర్ షెడ్ మహోత్సవం



**గుంటూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్ :** వాటర్ షెడ్ మహోత్సవం, మిషన్ వాటర్ షెడ్ పునరుత్థాన్ ప్రారంభోత్సవ సభ ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ బుధవారం పరిశీలించారు. ఈ నెల 10,11 తేదీలలో గుంటూరు గ్రామీణ మండలం వెంగళాయ పాలెం గ్రామంలో వాటర్ షెడ్ డెవలప్మెంట్ కాంపొనెంట్ - పి.యం.కె.ఎస్.వై (పిఎం కె ఎస్ వై) కార్యక్రమంలో భాగంగా అమృత్ సరోవర్ చెరువు అభివృద్ధి పనులను పరిశీలించి, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. వాటర్ షెడ్ మహోత్సవం, మిషన్ వాటర్ షెడ్ పునరుత్థాన్ ప్రారంభోత్సవ సభ" జరిగే లయోలా స్కూల్ ను సందర్శించి, అక్కడ సభకు వచ్చు వాహనాల పార్కింగ్ ఏర్పాట్లపై అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు వెస్ట్ తహసిల్దార్ వెంకటేశ్వర రావు, ఎంపీడీవో, ఏపీడీ డ్వామా తదితర అధికారులు పాల్గొన్నారు.

# వైద్యురాలు ఇంటిలో భారీ చోరీ

**తెనాలి, మేజర్ న్యూస్ :** రైల్వే స్టేషన్ సమీపంలోని వైద్యురాలి ఇంటిలో చోరీ జరిగింది. లాకర్లో దాచిన అర కేజీ బంగారం, రూ. 5.50 లక్షల నగదు అపహరణకు గురైనట్లు బాధితులు పిర్యాదు ఇచ్చినట్లు త్రీ సీఐ సాంబశివరావు తెలిపారు. ఈ నెల 1 న వైద్యురాలు కుటుంబంతో గుంటూరులోని బంధువుల ఇంటికి వెళ్లారు. గుంటూరు నుంచి తిరిగి ఇంటికి 3 వ తేదీన తిరిగి వచ్చారు. లాకర్లో బంగారం, నగదు మాయమమైనట్లు గుర్తించి పిర్యాదు చేసినట్లు చెప్పారు. వీటి విలువ సుమారు రూ. 65 లక్షలు ఉంటుందని బాధితులు చెబుతున్నారు. సంఘటన స్థలాన్ని త్రీ టౌన్ సీఐ సాంబశివరావు పరిశీలించారు. క్లూస్ టీమ్ సంఘటన స్థలంలో చేరుకుని ఆధారాలు సేకరించారు. ఇంటికి దొంగల పనేనని పోలీసులు అనుమానిస్తున్నారు. ఆ దిశగా ఆధారాలు ఇప్పటికే పోలీసులు ధృవీకరించినట్లు తెలుస్తోంది. అనుమానితులను విచారిస్తున్నట్లు సమాచారం.

# బెల్లంకొండ కోటను అభివృద్ధి చేయాలని కోరుతూ కలెక్టర్ కు వినతి



**పల్నాడు జిల్లా మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా బెల్లంకొండ మండల ంలో ఉన్న బెల్లంకొండ కోట ఎంతో చరిత్ర ప్రసిద్ధిగాంచిన గిరి దుర్గము. ఇక్కడకు ప్రతిరోజు ఎంతోమంది పర్యాటకులు సందర్శిస్తూ ఉంటారు. అయితే గిరిదుర్గం కావడం వలన యువకులు పిల్లలు మాత్రమే ఎక్కగ లుగుతున్నారు. పెద్దలకు అవకాశం లేకుండా పోయింది. అంతే కాకుండా బెల్లంకొండ మండల ప్రజలు చిరకాల వాంఛగా కోటకు ఘాట్ రోడ్డు వేయించుకొని గత చారిత్రిక వైభవాన్ని పునరుద్ధరించడానికి అదేవిధంగా ఈ ప్రాంత అభివృద్ధికి తోడ్పడే విధంగా తీర్చిదిద్దాలని కోరుకుంటున్నారు. ఇదే విషయాన్ని పలనాడు జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతిక శుక్లా ను కలెక్టరేట్లో కలిసి బెల్లంకొండ కోట చరిత్రను వివరించి చరిత్రలో బెల్లంకొండ కోట పాత్రను వివరించడం జరిగింది. అంతేకాకుండా బెల్లంకొండ కోట కొండ శిఖరాలను కలుపుతూ రాతి గోడ నిర్మించడం జరిగింది. కొండ శిఖరం మీద బురుజులని నిర్మించారు ఇప్పటికే నాలుగు బరుజులు మంచి స్థితిలో ఉన్నాయని బురుజులలో మనకి బెల్లంకొండ అంటే ఐకాన్ గా నిలిచే "అలరాజు బురుజు" చూపరులను ఎంతగానో ఆకర్షిస్తున్నది, ఒక పమల్లికార్జున స్వామి పేరుతోటి ఒక పెద్ద శివాలయము, 60 స్తంభాలతో కూడిన రెండు పెద్ద పెద్ద మండపాలు, రెండు దర్గాలు, ఒక చెరువు దిగుడు బావులు, ఇంకా ఎన్నో చారిత్రక అవశేషాలతో బెల్లంకొండ కోట అలరారుతుం ది. కాబట్టి ఇంతటి చారిత్రిక ప్రాశస్త్యం కలిగిన బెల్లంకొండ కోటను వెంటనే అభివృద్ధి చేయవలసిన ఆవశ్యకత ఉందని ముఖ్యంగా ఘాట్ రోడ్డు వేయించా లని కోరడం జరిగింది. అక్కడే ఉన్న ఫారెస్ట్ ఆఫీసర్ శ్రీమతి జి కృష్ణప్రియ తో టి కూడా వెంటనే మాట్లాడి సదరు ఫైల్ మీద సంతకం పెట్టి ఇమీడియట్ యా క్షన్ స్టార్ట్ చేయమని చెప్పటం కూడా జరిగిందని బెల్లంకొండ కోట అభివృద్ధి కమిటీ సమన్వయకర్త లేదా కన్వీనర్ శ్రీ కల్లి శివారెడ్డి తెలియజేశాడు.

# కోగంటి వారి పాలెంలో జెసి పత్తి పంట పరిశీలన



**పల్నాడు జిల్లా మేజర్ న్యూస్ :** జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే పొలం బాటన పట్టారు. పల్నాడు జిల్లాలోని అచ్చంపేట మండలం, కోగంటి వారి పాలెం పత్తి రైతులతో ముఖాముఖి నిర్వహించారు. వారి పంట పొలాలను ఆకస్మిక తనిఖీ చేశారు, పత్తి పంట పొలాల్లో దిగుబడి, పంట కాస్తున్న తీరును చూసి రైతులతో మాట్లాడారు. మండల వ్యవసాయ శాఖ అధికారి తో మాట్లాడారు, పత్తి రైతులతో ముఖా ముఖి నిర్వహించి, రైతుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపారు. కార్యక్రమంలో కోగంటి పాలెం వారి పత్తి రైతులు, మండల వ్యవసాయ శాఖ అధికారి, సత్తెనపల్లి ఆర్డీవో రమా కాంత రెడ్డి తదితరులు ఉన్నారు.

# జూదరుల అరెస్టు, సొత్తు స్వాధీనం

### – అరండలపేట సిఐ ఆరోగ్య రాజు

**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :** అరండలపేట పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట ఆడుతున్న ఏడుగురిని అరెస్టు చేసి, వారి వద్ద సొత్తు స్వాధీనం చేసుకున్నట్లు అరండల్ పేట సిఐ ఆరోగ్యం తెలిపారు. బుధవారం శారదా కాలనీ 9వ లైన్ లోను ఒక పశువుల పాకాలో పేకాట ఆడుతున్న ఎస్బి వారికి రాబడిన సమాచారం మేరకు ఎస్సై సుబ్బారావు వారి సిబ్బందితో కలిసి పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను, 6 సెల్ ఫోన్లు, నగదు రూ.37,380 సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్టు తెలిపారు.

# రాష్ట్రంలో జగన్ తీరు నవ్వుల పాలు

- మెడికల్ కాలేజీల పీపీపీ విధానంపై విమర్శలు దారుణంద
- విహారయాత్రలకు వెళ్లి వచ్చి తుఫాను సహాయంపై విమర్శలా ?
- రాష్ట్రంలో వైద్య రంగానికి పెద్ద పీట
- రూ.6.01 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు జిల్లా మేజర్ న్యూస్ :** ప్రతిపక్ష హోదా కూడా లేని జగన్ తీరు నవ్వుల పాలవుతోందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. బుధవారం స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు రూ.6.01లక్షల విలువైన చెక్కులను అందించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ రాష్ట్రంలో పిపిపి విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణం ద్వారా వైద్య విద్యార్థులకు బంగారు భవిష్య అందించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంటే. జగన్ విమర్శలు హాస్యాస్పదంగా ఉన్నాయని పేర్కొన్నారు. తుఫాను ఎదుర్కొనేందుకు తుఫాను నేపథ్యంలో ప్రభుత్వం ఆస్తి, ప్రాణ నష్టం లేకుండా సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అహర్నిశలు కృషి చేస్తే.. జగన్ విహార యాత్ర పూర్తి చేసుకుని రాష్ట్రానికి వచ్చి విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలోని ఎవరు ఇబ్బందులు పడకుండా ఆరోగ్యానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా రూ. 500 కోట్లతో సీఎంఆర్ఎఫ్ నిధులు అందించినట్లు తెలిపారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో రూ.6 కోట్ల వరకు సీఎంఆర్ఎఫ్ విడుదల చేశామన్నారు. గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి కృత నిశ్చయంతో పని చేస్తున్నామని చెప్పారు. పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని దరి చేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులకు తమ పిల్లలపై శ్రద్ధ నియంత్రణ లేకపోతే

### ఆ తరువాత పోలీసుల చేతుల్లో పడి కోర్టులో శిక్షలకు గురవుతారు ఎస్సై.. మోహన్



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ల రూరల్ పోలీస్ స్టేషన్ యస్ ఐ యమ్ మోహన్ మాట్లాడుతూ... తల్లిదండ్రులకు చేతులు జోడించి నమస్కరించి చేసుకుంటున్న విన్నపం. క్రమశిక్షణకు మారుపేరుగా ఉండే పాఠశాలల్లో విద్యార్థుల హెయిర్ స్టైల్ పై, వారి నడవడికపై ఎన్నిసార్లు హెచ్చరించినా, వారిప్రవర్తనలో మార్పు రావడం లేదు. ఉపాధ్యాయులు చూస్తూ.. ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో ఉంటున్నారు. తల్లిదండ్రులకు తమ పిల్లలపై శ్రద్ధ, నియంత్రణ లేకపోతే ఇలానే తయారవుతారు. క్రమశిక్షణ మాటలతో రాదు. కొద్దిపాటి దండన, భయభక్తులు ఉంటేనే వస్తుందన్నారు. పిల్లలకి బడిలో భయంలేదు. ఇంట్లో భయం లేదు. అందుచేతనే సమాజం ఈరోజు భయభ్రాంతులకి గురి అవుతున్నది. వాళ్ళే ఈ రోజుల్లో రౌడీలుగా తిరుగుతున్నారు. అభం శుభం తెలియని వాళ్ళని పొట్టన పెట్టుకుంటున్నారు. ఆ తర్వాత పోలీసు వారి చేతుల్లో పడి కోర్టులలో శిక్షలకి గురవుతున్నారు. గురువుని గౌరవించని సమాజం వినాశకాలానికి గురవుతుంది. ఇది నిజం అన్నారు. గురువంటే భయం లేదు, గౌరవం లేదు, ఇక చదువు, సంస్కారం ఎట్లా వస్తుంది? కొట్టొద్దు! తిట్టొద్దు! బడికి రానివాడ్ని ఎందుకు రావట్లేవు అని అడగొద్దు! చదవాలని, హోమ్ వర్క్ అని, చెప్పినా కొట్టినా తిట్టినా టీచర్లదే తప్పు ! 5వ తరగతి నుండే కటింగు స్టైలు, చినిగిన జీన్స్ గోడల మీద కూర్చోవడం. వెళ్ళే వారిని వచ్చే వారిని కామెంట్స్ చేయడం. ముందుగా తల్లి దండ్రులు టీచర్ అంటే గౌరవం, భయం ఉండేటట్లు పిల్లలకు మానసిక తర్ఫీదు ఇవ్వాలని మనవి. తల్లి తండ్రులు ఒక్కసారి మీ పిల్లల భవిషత్ పై ఆలోచించండి.. పిల్లలు చెడిపోవడానికి స్నేహితులు, ఫోన్లు, మీడియా 60% , కానీ 40% మాత్రం తల్లి దండ్రులే..! పిల్లల్ని గారాబం శృతిమించితే మొత్తానికే నష్టం వస్తుంది.. పిల్లల పట్ల మనం పాటిస్తున్న అజ్ఞానం, మూఢ నమ్మకాలు, స్వార్థం, అతి ప్రేమ వారిని చాలా వరకు బద్ధకస్తుల్ని చేస్తూ వారిని నాశనం చేస్తున్నారు. ఇప్పటి తరం 70% పిల్లలు.. తల్లిదండ్రులు కారు, బండి శుభ్రం మంటే తుడవరు. మంచి నీళ్ళు, పాలు, కిరాణా సరుకుల కోసం బయటికి వెళ్ళమంటే వెళ్లరు. లంచ్ బ్యాగ్ లు, స్కూల్ బ్యాగులు శుభ్రం చేసుకోరు. కనీసం ఇంటి దగ్గర చిన్న చిన్న పనులలో సహాయం చేయరు. రాత్రి 10 గంటలలోపు పడుకుని, ఉదయం 6 లేదా 7 గంటలలోపు నిద్ర లేవరు. గట్టిగా మాట్లాడితే ఎదురు తిరగబడి సమాధానం చెబుతారు. తిడితే వస్తువులను విసిరి కొడతారు. చూసేవాళ్లకు మనం మంచి హోదాలో ఉండాలి. రిచ్ లుక్, స్టేటస్ మెయింటైన్ చేయాలి అని భ్రమలో ఉన్నాం. ప్రేమతో, గారాబంగా మనం చేస్తున్న తప్పుల వలన కొందరు యువత 15 ఏళ్లకే ప్రేమ – దోమ అనటం, సిగరెట్స్, మందు, బెట్టింగ్, డ్రగ్స్, దొంగతనాలు, రేప్ లు, హత్యలు చేస్తున్నారు. మరికొంతమంది సోమరిపోతులా తయారవుతున్నారు.. అభినయాలు కనపడడం లేదు, అణకువగా ఉండటం రాదు, సంస్కృతి, సంప్రదాయాలు పట్టించుకోవడం లేదు.. పిల్లలకు.. బాధ్యత, మర్యాద, గౌరవం, కష్టం, నష్టం, ఓర్పు, సహనం, దాతృత్వం, ప్రేమ, అనురాగం, సహాయం, సహకారం, నాయకత్వం, మానసిక ధృఢత్వం, కుటుంబ బంధాలు, అనుబంధాలు, దైవ భక్తి, దేశ భక్తి కొంచెం కష్టమైనా సరే ఇవి తప్పక చిన్న వయసులోనే పిల్లలకు అలవాటు చేయాలి. మంది కోసం బ్రతకద్దు మన ఆరోగ్యం, మన ఆనందం కోసం బ్రతుకుదాం. ఇవన్ని అలవాటు అయితే ఆరోగ్యం, మానసిక పరిస్థితి, సామాజిక స్పృహ, ఉత్తమ జీవన విధానం వారికి అందించిన వారమవుతాం..భావితరాల పిల్లల కోసం ,పిల్లలను మార్చే బాధ్యత మన అందరిపై కలదన్నారు.

# అయ్యప్ప స్వామి దేవస్థానంలో

### ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పట్టణం శివారులోని అయ్యప్ప నగర్ లో గల శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానంలో నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు అంచూరి శ్రీనివాసరెడ్డి పాలకవర్గ సభ్యులు ఘన స్వాగతం పలికారు. మేళ తాళాలతో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీకృష్ణదేవరాయలను ఆలయ పాలకవర్గం పూలమాలలతో శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆలయ అభివృద్ధికి ఎంపీ సహాయ సహకారాలను కమిటీ సభ్యులు కోరారు. ఈ సందర్భంగా ఎంపి ప్రసంగిస్తూ భక్తులకు కావలసిన సదుపాయాలను ఏర్పాట్లు చేసే విషయంలో తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. పల్నాడు లోని మొట్టమొదటి అయ్యప్ప స్వామి దేవాలయంగా పిడుగురాళ్ల ఆలయానికి జిల్లాలోని ప్రత్యేక గుర్తింపు పొందినది. అంతేకాకుండా హైదరాబాద్ టు చెన్నై ప్రధాన రహదారిలో ఈ ఆలయం ఉండటం మూలంగా ఇతర రాష్ట్రాల భక్తులు కూడా ఈ ఆలయాన్ని సందర్శించి దేవునికి సేవలు చేయటం ఎంతో ప్రత్యేకమైనదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ ఉన్నం నాగ మల్లికార్జునరావు, అత్తోట నరసింహారావు, మల్లెల ఆదినారాయణ, గుదే వెంకటేశ్వర్లు, వడ్డవల్లి సాంబశివరావు, గండికోట వెంకటేశ్వర్లు, మేకల రాంబాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ ఉన్నం భారతి ఆంజనేయులు, ఆలయ మేనేజర్ లక్ష్మయ్య, ఆలయ పూజారి సతీష్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# న్యూయార్క్ మేయర్ ఎంపిక పట్ల హర్షం – అమీర్ అలీ





**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** భారత సంతతికి చెందిన ముస్లిం మైనార్టీ యువకుడు జోహా రాన్ మందాని న్యూయార్క్ మేయర్ గా ప్రతిపక్ష డెమొక్రటిక్ పార్టీ తరఫున ఎన్నిక కావటం పట్ల పలనాడు జిల్లా తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ అమీర్ అలీ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అమీర్ అలీ మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత సంపన్న నగరమైన న్యూయార్క్ నగరానికి ప్రతిపక్షం తరఫున ఎంపిక కావటం ఆనందదాయకం అన్నారు. మందాని తల్లిదండ్రులు ఇండియన్స్ కావటం గర్వకారణం అన్నారు. తల్లి ప్రముఖ దర్శకురాలు మీరా నాయర్ పంజాబ్ రాష్ట్రానికి చెందిన హిందూ కుటుంబానికి చెందిన వ్యక్తి, తండ్రి మహమ్మద్ మందాని ఉత్తర ప్రదేశ్ కు చెందిన కుటుంబం ఈయన అమెరికాలో యూనివర్సిటీ ప్రొఫెసర్ గా పనిచేశారు. మందాని ఎన్నికల ప్రచారంలో భాగంగా తాను సోషలిస్టు ముస్లిం వ్యక్తినని ప్రకటించారు. ఈయన ప్రత్యేకంగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తోనే పోటీ పడ్డాడు. ఎన్నో ప్రత్యేకతలు సంతరించుకొని జరిగిన ఈ ఎన్నికలలో ప్రపంచవ్యాప్తంగా అందరూ ఆసక్తిగా ఎదురుచూసిన ఎన్నికలలో మందాన్ని గెలుపు ప్రజాస్వామ్యాన్ని అమెరికా నడిబొడ్డున నిలబెట్టినట్లు ప్రపంచ మేధావులు కొనియాడుతున్నారు. ఈ సమావేశంలో జిల్లా వాణిజ్య సెల్ అధ్యక్షుడు పాండురంగ శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షుడు పిల్లి చెన్నారావు, మంద డేవిడ్, రూరల్ అధ్యక్షుడు గండికోట వెంకటేశ్వర్లు, జనసేన నాయకులు కాసిం సైదా, కామిశెట్టి రమేష్ తది తరులు పాల్గొన్నారు.

# వైభవంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

## ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన శివయ్య



**మాచవరం, మేజర్ న్యూస్ :** కార్తీక పౌర్ణమి వేడుకలు పురస్కరించుకొని మాచవరం మండలంలోని పలు గ్రామాల్లో ఈ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు ఆయా గ్రామాల్లోని శివాలయాల్లో తెల్లవారుజామునుండే భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారికి పంచామృతాలతో అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు మాచవరంలోని భ్రమరాంబా సమేత చెన్న మల్లేశ్వర స్వామి దేవాలయంలో ఆలయ పూజారి బెల్లంకొండ సత్యానంద శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించి అనంతరం ప్రత్యేక అలంకరణతో వివిధ రకాల పండ్లు ప్రసాదాలను స్వామివారిని సమర్పించారు. అలాగే మొర్జంపాడు సమీపంలోని భ్రమరాంబా సమేత బుగ్గ మల్లేశ్వర స్వామి వారి దేవాలయంలో కూడా తెల్లవారి నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై శివలింగానికి అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు రాత్రికి దేవాలయ ప్రాంగణంలో మహిళలు కార్తీక దీపాలు వెలిగించారు ఆలయ శాశ్వత ధర్మకర్తలు మండాది వంశీకులు మరియు దాతల సహాయంతోభక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అలాగే కొత్తపాలెం గంగా పార్వతి సమేత నీలకంఠేశ్వర స్వామి వారి దేవాలయంలో కూడా ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు పిన్నెల్లి గ్రామంలోని భీమ లింగేశ్వర స్వామి దేవాలయంలో ఈ వేడుకలు రాత్రి ఘనంగా నిర్వహించారు ఆయా దేవాలయాల్లో భక్తులకు దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో ఉచిత ప్రసాదాలు పండ్లు పంపిణీ చేశారు ఉదయం నుండి మహిళలు ఉపవాస దీక్షలు ఉండి రాత్రికి చందమామను చూసి కార్తీక పౌర్ణమి భోజనాన్ని ఆచరించారు ఈ సందర్భంగా ఆయన దేవాలయాలకు ప్రత్యేక విద్యుత్ అలంకరణలు ఏర్పాటు చేశారు.

# వైసిపి నిరంకుశ వైఖరి తోనే డీఎస్సీ 1998 క్వాలిఫైడ్ అభ్యర్థులకు అన్యాయం

## మీరైనా న్యాయం చేయండి అంటూ లోకేష్ ను వేడుకున్న అభ్యర్థులు



**గుంటూరు, విద్యా మేజర్ న్యూస్ :** వైసిపి నిరంకుశ వైఖరితోనే 1998 డీఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థులకు అన్యాయం జరిగిందని కూటమి ప్రభుత్వం వారికి తగిన న్యాయం జరిపి క్వాలిఫైడ్ అభ్యర్థులకు ఉపాధ్యాయ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమంలో భాగంగా డీఎస్సీ 1998 మిగిలిన అభ్యర్థుల సమైక్య అధ్యక్షుడు కే.శ్రీనివాసరావు టబైరవ కోనఊ విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ కలిసి సమస్యల ను విన్నవించారు. గత ప్రభుత్వం అన్యాయం చేయడం వల్ల దాదాపు 1814 మిగిలిపోయాము. కూటమి ప్రభుత్వం రాకముందు యువగళంలో పాదయాత్రలో నారా చంద్రబాబు నాయుడు ని, తమరిని మేము కలవడం జరిగినదనీ గుర్తు చేశారు. మన ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా అనేకసార్లు తమరిని ముఖ్యమంత్రి వర్లను మాకు సంబంధించిన ఆఫీసర్లను పదే పదే పదే కలవడం జరిగినది. మన ప్రభుత్వం వచ్చిన తర్వాత మొదటి జరిగిన అసెంబ్లీలో విష్ణు కుమార్ రాజు వీరు 1814 మంది మిగిలి ఉన్నారు వీరందరికీ ఉద్యోగాలు ఇవ్వాలని అసెంబ్లీలో నేరుగా తమరిని అడగడం జరిగినదని పేర్కొన్నారు. తమరు 595 అప్రూవల్ అయ్యున్నవి వాటికి తోడుగా మిగిలిన వారందరికీ కూడా సీఎం తో మాట్లాడి వారికి కచ్చితంగా న్యాయం చేస్తామని అసెంబ్లీలో కూడా తమరు భరోసా ఇవ్వడం జరిగినదని మంత్రి లోకేష్ దృష్టికి తెచ్చారు. ఇటీవల జరిగిన జీవోఎం మీటింగ్ లో అన్ని టీచరు సంఘాల నాయకులు మాకు ఉద్యోగాలు ఇవ్వాలని తమరిని కోరారని గుర్తు చేయడం జరిగినది. మన ప్రభుత్వం వచ్చి 17 నెలలు అవుతున్న మాకు ఉద్యోగాలు ఇంకా ఇవ్వలేదు మరియు 60 ఏళ్ళు రిటైర్డ్ అయి ప్రస్తుతం కేవలం 1500 మంది మిగిలి ఉన్నాము అయితే గత ప్రభుత్వంలో అప్రూవల్స్ మిగిలి ఉన్న పోస్టులు కేవలం 595 పోస్టులు మాత్రమే అయ్యున్నవి అవి అధికారులు చూపిస్తున్నరని పేర్కొన్నారు. అవే ఇస్తే దాదాపు 900 మంది రోడ్డును పడిపోతామని, మా అందరికీ ఆత్మతులే శరణం. వాటికి తోడుగా అదనంగా మాకు 900 పోస్టులు కలపగా మొత్తం 1500 అభ్యర్థులకు ఈనెల జరిగే 10వ తేదీ క్యాబినెట్లో చర్చకు వచ్చేటట్లు చేయగలరని మంత్రి లోకేష్ ను కోరారు. ఉద్యోగాలు వచ్చిన వెంటనే మా మొదటి నెల జీతం అమరావతి నిర్మాణానికి విరాళముగా ఇవ్వగలమని కె.శ్రీనివాసరావు (భైరవకోన)డిస్సీ 1998 మిగిలిన అభ్యర్థుల సమైక్య అధ్యక్షుడు పేర్కొన్నారు.

# యూనివర్సిటీలకు సంబంధించి యూనిఫైడ్ యాక్ట్ ను రూపొందించండి

## ఉన్నత విద్యలో పాఠ్యప్రణాళికను ప్రక్షాళనకు చర్యలు తీసుకోండి



**-ఐటిఐలు, యూనివర్సిటీలను నవంబర్ లోగా పరిశ్రమలతో అనుసంధానించండి**
**-కేజీ నుంచి పీజీ వరకు స్టూడెంట్ ట్రాకింగ్ వ్యవస్థను సమర్థంగా రూపొందించాలి**
**-యూనివర్సిటీలు, ట్రిపుల్ ఐటీల్లో వందశాతం ప్రాంగణ నియామకాలకు చర్యలు చేపట్టండి**
**-ఉన్నత విద్యపై సమీక్షలో మంత్రి నారా లోకేష్ ఆదేశం**

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో పరిపాలనకు సంబంధించి యూనిఫైడ్ యాక్ట్ రూపొందించాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఉన్నత విద్య, ఇంటర్మీడియట్ విద్యపై అధికారులతో ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేష్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కళాశాలల్లో నాలుగేళ్ల పాటు ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులకు ఉద్యోగాలు లభించడం లేదు. అమీర్ పేటలో నాలుగు నెలల కోచింగ్ తో విద్యార్థులు ఉద్యోగాలు సాధిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఉన్నత విద్య పాఠ్యప్రణాళికను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉంది. ఐటిఐలు, యూనివర్సిటీలను నవంబర్ లోగా పరిశ్రమలతో అనుసంధానానికి చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా మంత్రి అధికారును ఆదేశించారు. ప్రైవేటు కాలేజీలను కూడా నైపుణ్యం పోర్టల్ తో అనుసంధానం చేసి ప్రాంగణ నియామకాలకు గ్యారంటీ ఇవ్వాలని, కళాశాలల్లో తప్పనిసరిగా ముఖ ఆధారిత హాజరుకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. కేజీ నుంచి పీజీ వరకు స్టూడెంట్ ట్రాకింగ్ వ్యవస్థను సమర్థంగా రూపొందించాలని, ఎన్ఐఆర్ఎఫ్ ర్యాకింగ్స్ మెరుగుదలకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టుల భర్తీపైనా సమావేశంలో చర్చించారు. సమర్ధ్, ఈ-గవర్నెన్స్ పైనా సమావేశంలో చర్చించారు. యూనివర్సిటీలు, ఐటిఐ, ట్రిపుల్ ఐటీల్లో ప్రాంగణ నియామకాలపై ఈ సందర్భంగా మంత్రి ఆరా తీశారు. విద్యార్థుల వందశాతం ప్రాంగణ నియామకాలకు చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అన్ని యూనివర్సిటీల్లో స్టూటెండ్ ఫీడ్ బ్యాక్ మెకానిజం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంటర్మీడియట్ లో ఉత్తీర్ణతా శాతం పెంపునకు చర్యలు చేపట్టండి. ఇంటర్మీడియట్ లో ఉత్తీర్ణతా శాతం పెంపునకు చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. ఇంటర్ విద్యపై ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఇంటర్ లో చేపట్టిన సంస్కరణలను ఈ సందర్భంగా అధికారులు మంత్రికి వివరించారు. ఇకపై అన్ని గ్రూపులకు వారాంతపు పరీక్షలు నిర్వహించడంతో పాటు ట్రాకింగ్ వ్యవస్థను రూపొందించినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వృత్తి విద్య కోర్సులను అభ్యసిస్తున్న విద్యార్థులను ట్రాకింగ్ చేయాలి. ప్రైవేటు కాలేజీలకు అనుమతులపై కాలపరిమితి ఉండాలని ఈ సందర్భంగా మంత్రి ఆదేశించారు. అక్షర ఆంధ్ర కార్యక్రమంపైనా మంత్రి సమీక్షించారు. ఈ ఏడాది 25 లక్షల మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని, ఈ దిశగా చర్యలు చేపట్టినట్లు అధికారులు వివరించారు. ప్రైవేటు యూనివర్సిటీలపైనా సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో మానవవనరుల శాఖ కార్యదర్శి కోన శశిధర్, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ కె.మధుమూర్తి, కళాశాల విద్యాశాఖ డైరక్టర్ నారాయణ భరత్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

# జగన్ బూటకపు మాటలు మానుకోవాలి - ఎమ్మెల్సీ ఆలపాటి



**తెనాలి, మేజర్ న్యూస్ :** జగన్ వి అన్నీ బూటకపు మాటలని మాజీ మంత్రి, శాసన మండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఎద్దేవా చేశారు. బుధవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతుల గురించి మాట్లాడే అర్హత జగన్ కు లేదని గత వైసీపీ పాలనలో రైతులను నిర్వీర్యం చేసిన ఘనత జగన్ కి చెల్లిందని అన్నారు. నేడు రైతుల పక్షాన మొసలి కన్నీరు కార్చడం కాదని అధికారంలో ఉండగా రైతులను పట్టించుకోకుండా ఇప్పుడు పగటి వేషాలు వేస్తే ప్రజలు మర్చిపోరని అన్నారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఖుద్దూస్,తెనాలి,కొల్లిపర మండల పార్టీ అధ్యక్షులు నల్లిబోయిన నాగేశ్వరరావు,చిన్న కోటిరెడ్డి, కేసన కోటేశ్వరరావు, వసంతం అశోక్, జొన్నాదుల మహేష్, అక్కిశెట్టి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించిన ఏవో



**నకరికల్లు మేజర్ న్యూస్ :** నకరికల్లు మండలం లోని త్రిపురాపురం గ్రామం లో గ్రామ పంచాయితీ కార్యాలయం నందు రైతులకు భూమి ఆరోగ్యం మరియు భూసారం పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జిల్లా శిక్షణ కేంద్రం వ్యవసాయ అధికారి యం. అరుణ మాట్లాడుతూ సేంద్రీయ పద్ధతిలో భూసారాన్ని పెంపొందించుకోవాల%శీ%టే పచ్చి రొట్ట పైర్లు, పంట అవశేషాలను కాల్చి వెయ్యకుండా కుళ్ళ బెట్టుకోవాలని తెలిపారు. అలాగే జీవన ఎరువులు వాడకం వలన రసాయన ఎరువుల వాడకం 20% తగ్గుతుందని చెలియచేశారు. మండల వ్యవసాయ అధికారి, నకరికల్లు శ్రీ కె. దేవదాసు మాట్లాడుతూ వరిలో వచ్చే చీడపీడల గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా శిక్షణ కేంద్రం విస్తరణ అధికారి కరీమున్, త్రిపురాపురం సర్పంచి శ్రీనివాసరావు,గ్రామ వ్యవసాయ సహాయకురాలు ఎస్.కె ముస్తాక్, గ్రామ నాయకులు రైతులు పాల్గొన్నారు.

# గణపవరంలో ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ ప్రోగ్రాంలో కలెక్టర్ కృతికా శుక్ల



**రాజుపాలెం మేజర్ న్యూస్ :** మండలంలోని గణపవరం గ్రామంలో ఆయిల్ పంప్ ప్లాంటేషన్ ప్రోగ్రాంలో పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్ల పాల్గొని ముందుగా మొక్క నాటి ప్లాంటేషన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శుక్ల మాట్లాడుతూ రైతులందరూ అంతర పంటలు వేయాలని సూచించారు. ముందుగా ఆయిల్ పంప్ పంటేషన్ చేస్తున్న రైతుని అభినందించారు, ప్రతి రైతు పత్తి, మిర్చి, వరి ఎప్పుడు ఒకే పంట కాకుండా అంతర్ పంటలుగా కూరగాయలు, ఫ్రూట్స్ అనేక రకాల పంటలపై దృష్టి సారించాలని, అంతర పంటల వల్ల రైతులకు ఆదాయం పెరుగుతుందని ఆమె తెలిపారు. రైతులు డ్రిప్ సిస్టం పెట్టుకుంటే 90% సబ్సిడీ ప్రభుత్వం కల్పిస్తున్నామని, ఎస్సీ ఎస్టీలకు హండ్రెడ్ పర్సెంట్ సబ్సిడీ ఇస్తుందని రైతులు అందరూ వినియోగించుకోవాలని తెలిపారు, ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ డిమాండ్ ఉన్న పంట అని, రైతులకు ఎగరాకి 50 మొక్కలు ఇస్తుందని, మూడు సంవత్సరాల్లో పంట కోతకు వస్తుందని, ఈ మూడు సంవత్సరాల్లో అంతర్ పంటలు వేసుకోవచ్చని, రైతులు పండించిన పంటను మండల కేంద్రంలోని కొనుగోలు చేసే విధంగా ఏర్పాట్లు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ హొదాల్లో ఉన్న అధికారులు, రైతులు పాల్గొన్నారు.


## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఉన్న నియోజకవర్గాల ఇన్చార్జ్ (ఆర్సీ) గా పనిచేసేందుకు విలేకరులు కావలెను. వాటిలో నరసరావుపేట, వినుకొండ, పొన్నూరు, తెనాలి, తాడికొండ, మంగళగిరి చిలకలూరిపేట, పెద్దకూరపాడు మండలాల నుంచి దాచేపల్లి, నరసరావుపేట టౌన్, నరసరావుపేట రూరల్, రొంపిచర్ల మండలాలకు విలేకరులు కావలెను. సంప్రదించేందుకు

**ఎన్.లక్ష్మినారాయణ**
(రీజనల్ మేనేజర్), ఫోన్ నెం 63011 07116


ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం. 63011 07116

# మద్దతు ధరతో పత్తి కొనుగోలుకు పకడ్బందీగా ఏర్పాట్లు



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** జిల్లాలో సీసీఐ ద్వారా మద్దతు ధరకు రైతుల నుంచి పత్తి కొనుగోలు సజావుగా కొనసాగేలా అన్ని ముందస్తు ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా తెలిపారు. బుధవారం ఫిరంగిపురంలోని సెయింట్ ఆన్స్ పాఠశాలలో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా సీసీఐ కేంద్రాల్లో మద్దతు ధరకు పత్తి కొనుగోలు పై ఫిరంగిపురం, మేడికొండూరు మండలాల్లోని పత్తి రైతులకు , వ్యవసాయ సహాయకులకు నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 25 వేల హెక్టార్లలో దాదాపు 70,800 మంది రైతులు పత్తిని సాగు చేయడం జరిగిందన్నారు. ఒక్క ఫిరంగిపురం మండలంలోని 5,000 హెక్టార్లలో పత్తిని సాగు చేయడం జరిగిందని చెప్పారు.కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా మద్దతు ధరకు పత్తి కొనుగోలుకు నాలుగు కేంద్రాల్లో 12 జిన్నింగ్ మిల్లును మ్యాపింగ్ చేయడం జరిగిందని తెలిపారు. రైతులకు ఇబ్బంది లేకుండా పత్తి కొనుగోలు జరిగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారన్నారు. మద్దతు ధరకు పత్తి కొనుగోలు గతంలో మాదిరి సీఎం యాప్ లో రైతుల వివరాలు నమోదు చేయడంతో పాటు, ఈ సంవత్సరం నుంచి సీసీఐ వారి కపాస్ కిసాన్ యాప్ లో రైతులు పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకువెళ్లే స్లాట్ తేదీని బుక్ చేసుకోవాలన్నారు. స్లాట్ బుక్ చేసుకున్న రైతులు అనివార్య కారణాల వల్ల బుకింగ్ ను ఎన్నిసార్లైనా రద్దు చేసుకొని మరల బుకింగ్ చేసుకుని వీలు ఉందన్నారు. కానీ స్లాట్ బుక్ చేసుకొని రద్దు చేసుకోకుండా ఆ సమయానికి కొనుగోలు కేంద్రానికి వెళ్లకుండా ఉంటే మరొక్కసారి మాత్రమే బుకింగ్ చేసుకోవడానికి వీలు ఉంటుందని అప్పటికి వెళ్లకపోతే తదుపరి రైతుల వివరాలను హోల్డ్ లో పెడతారన్నారు. కపాస్ కిసాన్ యాప్ లో స్లాట్ బుక్ చేసుకుని నూతన విధానంపై గ్రామాల్లోని వ్యవసాయ సహాయకులు రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. రైతు సేవాకాంద్రాల వారిగా పత్తి సాగుచేసిన రైతులు వివరాలు, వారి పంట ఉత్పత్తి కొనుగోలు కేంద్రాలకు తీసుకువెళ్ళు తేదీల వివరాలను వ్యవసాయ సహాయకుల వద్ద అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. గ్రామం పరిధిలో పత్తి సాగు చేస్తున్న రైతులతో ప్రత్యేకంగా వాట్సఅప్ గ్రూపులు ఏర్పాటు చేసి సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించాలన్నారు. క్షేత్రస్థాయిలో రైతుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవడం జరుగుతుందని, రైతులకు అవగాహన కల్పించడంలో నిర్లక్ష్యం వహించే వ్యవసాయ సహాయకులపై చర్యలు తీసుకుంటామన్నారు. వ్యవసాయ, రెవిన్యూ, మార్కెటింగ్ శాఖల ఆధ్వర్యంలో మద్దతు ధరకు పత్తి కొనుగోలును పర్యవేక్షించడం జరుగుతుందని కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బంది ఉంటే రైతులు సంబంధిత అధికారులు దృష్టికి తీసుకు వెళ్తే వెంటనే పరిష్కరిస్తారని సూచించారు. జిల్లా స్థాయిలోనూ ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్




ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇటీవల తుఫాను నేపథ్యంలో పత్తి పంటకు యూరియా, పొటాషియం అవసరం ఉందని రైతులు తెలియజేశారని జిల్లాలో పూర్తిస్థాయిలో ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అయితా నాగేశ్వరావు మాట్లాడుతూ సిసిఐ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాల ప్రకారం రైతులు పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకొని వెళ్లాలన్నారు. కపాస్ కిసాన్ యాప్ లో స్లాట్ బుకింగ్ కు రైతు సేవా కేంద్రాల్లోని వ్యవసాయక సహాయకులు సహకారం అందిస్తారన్నారు. జిల్లా మార్కెటింగ్ శాఖ ఏడి సత్యనారాయణ చౌదరి సీఎం యాప్ లో, కపాస్ కిసాన్ యాప్ లో వివరాలను నమోదు చేసే విధానాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పలువురు రైతులు మాట్లాడుతూ తేమ శాతాన్ని పరీక్షించుకోవడానికి రైతు సేవా కేంద్రాల్లో పరికరాలను అందుబాటులో ఉంచాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో శ్రీనివాసులు, తహసిల్దార్ ప్రసాద రావు, సి సి ఐ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# సత్తా చాటిన అంకిరెడ్డిపాలెం క్రీడాకారులు



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** చదువులతో పాటు క్రీడల్లోనూ పాఠశాల మరియు కళాశాల విద్యార్థినులు ఈ ఏడాది ఉత్తమ ప్రతిభ కనబరిచి డివిజన్ , జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం ఆనందంగా ఉందని అంకిరెడ్డిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ ప్రధానోపాధ్యాయురాలు చావలి సరోజిని తెలియజేస్తూ..సోమవారం నరసరావుపేట సెయింట్ ఆన్స్ పాఠశాలలో జరిగిన యస్ జీ ఫ్ అండర్-19 ఉమ్మడి గుంటూరు జిల్లా హాండ్ బాల్ జట్టు ఎంపిక కోసం నిర్వహించిన జట్టులో స్థానం సంపాదించిన కళాశాల ఇంటర్ విద్యార్థిని ఐశ్వర్య ఈ నెల 23 నుండి ప్రకాశం జిల్లా సింగరాయకొండలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు మరియు ఆదివారం అంకిరెడ్డిపాలెం లో నిర్వహించిన బాస్కెట్ బాల్ జిల్లా జట్టు కి ఎంపిక అయినారు. ఇంటర్ విద్యార్థిని దొడ్డా నేత్ర ఈనెల 25 నుంచి విశాఖపట్నంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని బుధవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో వారివురిని అభినందించారు. ఈ సందర్భంగా విశ్రాంత వ్యాయామ అధ్యాపకుడు సంజీవ రెడ్డి మాట్లాడుతూ.. అమ్మాయిలు కూడా అబ్బాయిలతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ముఖ్యంగా ఇటీవల కాలంలో మహిళలు అన్ని క్రీడల్లోనూ సత్తా చాటుతున్నారని తెలిపారు. కళాశాల ఇంచార్జి రామచంద్ర రావు మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించటం సంతోషంగా ఉందన్నారు. ఫిజికల్ డైరెక్టర్ నాగిరెడ్డి మాట్లాడుతూ.. పాఠశాల స్థాయిలో విద్యార్థులకు మెరుగైన శిక్షణ ఇవ్వడం వలన జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తంచేస్తూ కష్టపడితే ఫలితాలు, పతకాలు ఉత్తమంగా ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శాంతిప్రియ , శ్రీనివాసరావు, విశ్రాంత అధ్యాపకుడు గంగాధర రెడ్డి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## యువతి, యువకుడు ఆత్మహత్య

తెనాలి, మేజర్ న్యూస్ : ప్రేమను పెద్దలు అంగీకరించలేదని యువతి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండల పరిధిలోని కొలకలూరు గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. ఇది తెలుసుకున్న యువకుడు కాల్వలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీంతో గ్రామంలో విషాదచాయలు అలముకున్నాయి. సేకరించిన వివరాల ప్రకారం కొలకలూరు గ్రామానికి చెందిన యువతి బీ ఫార్మసీ చదువుతున్నది. అదే గ్రామానికి చెందిన యువకుడు ఇంజనీరింగ్ మూడవ సంవత్సరం చదువుతున్నాడు. వీరిరువురూ గత కొంతకాలంగా ప్రేమించుకున్నారు. పెళ్లి చేసుకోవాలని భావించడంతో ఇంటిలో వారి అంగీకరించలేదని యువతి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఇది తెలుసుకున్న యువకుడు కాల్వలో దూకాడు. కాల్వలోకి దూకిన యువకుడు గల్లంతవ్వడంతో యువకుని కోసం గాలిస్తున్నారు. యువతి, యువకుల కుటుంబాల్లో విషాద ఛాయలు అలముకున్నాయి. రూరల్ పోలీసులు సంఘటనపై పిర్యాదు అందలేదని చెప్పారు.